


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 95 | గురువారం 27 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 95 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 27 THURSDAY NOVEMBER 2025 PAGES : 8 Rs :2-00


# రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే కనిపించాలి: సీఎం చంద్రబాబు

- గుంతల్లేని రహదారులే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అన్న సీఎం చంద్రబాబు
- ఏపీ-లింక్ సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయాలని అధికారులకు ఆదేశం
- రోడ్ల నిర్మాణంలో నాణ్యత, ఇంజనీర్లకు జవాబుదారీతనం తప్పనిసరి
- పనుల పర్యవేక్షణకు డ్రోన్లు, శాటిలైట్ టెక్నాలజీ వినియోగించాలని సూచన



రాష్ట్రంలోని రహదారులను గుంతలు లేకుండా (పాత్ హెూల్ ఫ్రీ) తీర్చిదిద్దడమే ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యతాంశమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అదే సమయంలో, ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీ-లింక్) ను ఆర్థికంగా బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో రహదారులు, భవనాల (ఆర్ అండ్ బీ) శాఖపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ఏపీ-లింక్ సంస్థ ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. దానిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఆర్ అండ్ బీ శాఖకు వివిధ మార్గాల్లో వచ్చే ఆదాయాన్ని ఏ మేరకు వినియోగించుకోవచ్చో పరిశీలించాలి. లాజిస్టిక్స్ రంగంలోకి భారీగా పెట్టుబడులు ఆకర్షిస్తే సంస్థ బలపడుతుంది. తద్వారా రాష్ట్రంలో రహదారుల నెట్‌వర్క్‌తో పాటు ఇతర మౌలిక సదుపాయాలను అద్భుతంగా తీర్చిదిద్దవచ్చు" అని దిశానిర్దేశం చేశారు.

**నిర్మాణంలో నాణ్యత, జవాబుదారీతనం ముఖ్యం**

రోడ్ల నిర్మాణం, నిర్వహణలో నాణ్యతా ప్రమాణాల విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని సీఎం స్పష్టం చేశారు. "నాణ్యతలో రాజీపడే కాంట్రాక్టర్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా, పర్యవేక్షణ చేసే ఇంజనీర్లు కూడా పూర్తి జవాబుదారీతనంతో పనిచేయాలి. రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే కనిపించాలి" అని ఆయన అన్నారు. ఈ ఏడాది మార్చిలో ఆమోదించిన పనులు కేవలం 10-15 శాతం మాత్రమే పూర్తి కావడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, ఇటీవల ఆమోదం పొందిన పనులను వచ్చే నెల నుంచి ప్రారంభించాలని, పెండింగ్‌లోని పనులన్నీ వచ్చే ఏడాది నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.

**పర్యవేక్షణకు ఆధునిక టెక్నాలజీ**

రహదారుల పరిస్థితిని, నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలని చంద్రబాబు సూచించారు. "అవసరమైతే డ్రోన్లు, లైడార్ సర్వే, శాటిలైట్ సర్వేల ద్వారా రోడ్ల పరిస్థితిని, పనుల నాణ్యతను పరిశీలించాలి" అని తెలిపారు. మొంథా తుఫాను వల్ల దెబ్బతిన్న రోడ్లు, వంతెనల పునరుద్ధరణ పనులను వెంటనే పూర్తి చేయాలని, పీపీపీ విధానంలో చేపట్టే రోడ్ల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. వైట్ టాపింగ్ రోడ్ల నిర్మాణంపై పైలట్ ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర రహదారులతో పాటు జాతీయ రహదారుల పనుల్లోనూ జాప్యం జరగకుండా చూడాలని, భూసేకరణ వంటి అంశాల్లో కేంద్రానికి పూర్తి సహకారం అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. "ప్రజాప్రతినిధులంతా 'స్టేట్ ఫస్ట్-డెవలప్‌మెంట్ ఫస్ట్' అనే విషయాన్ని గుర్తించి పనిచేయాలి" అని సీఎం పిలుపునిచ్చారు. ఈ సమీక్షలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఆర్ అండ్ బీ, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## షేక్ హసీనాను అప్పగించాలన్న బంగ్లాదేశ్ అభ్యర్థనపై భారత్ స్పందన

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలంటూ ఆ దేశం నుంచి వచ్చిన అభ్యర్థనపై భారత ప్రభుత్వం స్పందించింది. ఈ అభ్యర్థన తమకు అందిందని, ప్రస్తుతం దాన్ని పరిశీలిస్తున్నామని బుధవారం వెల్లడించింది. న్యాయ, అంతర్గత చట్టపరమైన ప్రక్రియల్లో భాగంగా ఈ పరిశీలన జరుగుతుందని స్పష్టం చేసింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వారపు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు. "అవును, మాకు అభ్యర్థన అందింది. దానిని మా న్యాయ, చట్టపరమైన ప్రక్రియల ప్రకారం పరిశీలిస్తున్నాం. బంగ్లాదేశ్‌లో శాంతి, ప్రజాస్వామ్యం, స్థిరత్వం నెలకొనాలని భారత్ కోరుకుంటోంది. ఆ దేశ ప్రజల ప్రయోజనాలకు మేం కట్టుబడి ఉన్నాం" అని ఆయన పేర్కొన్నారు. 2024 జులైలో జరిగిన నిరసనలకు సంబంధించి మానవతా వ్యతిరేక నేరాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ (%×జు%) షేక్ హసీనాకు మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ తీర్పు తర్వాత ఆమెను అప్పగించాలంటూ బంగ్లాదేశ్ ప్రభుత్వం భారత్‌ను కోరింది. ఇదే కేసులో హసీనా మాజీ సహాయకుడు, మాజీ హెూం మంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్‌కు కూడా మరణశిక్ష పడగా, అప్రూవర్‌గా మారిన మాజీ ఐజీపీ చౌదరి అబ్దుల్లా అల్-మామున్‌కు ఐదేళ్ల జైలు శిక్ష



విధించారు. ఈ తీర్పుపై షేక్ హసీనా తీవ్రంగా స్పందించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాని మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ట్రైబ్యునల్ కీలుబొమ్మలా పనిచేస్తోందని, ఇది కక్ష సాధింపు చర్య అని ఆరోపించారు. "మధ్యంతర ప్రభుత్వంలోని తీవ్రవాద శక్తులు నన్ను, నా అవామీ లీగ్ పార్టీని రాజకీయంగా అంతం చేసేందుకు ఈ కుట్ర పన్నాయి. మహ్మద్ యూనస్ అస్తవ్యస్త పాలన నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ కపట నాటకానికి తెరతీశారు" అని ఆమె ఒక ప్రకటనలో దుయ్యబట్టారు.

## రాజధానిలో వెంకన్న ఆలయ విస్తరణ... సీఎం చంద్రబాబు చేతుల మీదుగా భూమిపూజ

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఆధ్యాత్మిక శోభను ఇనుమడింపజేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. వెంకటపాలెంలో కొలువైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు (నవంబరు 27) ఉదయం 10:30 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. మొత్తం రూ.260 కోట్ల భారీ వ్యయంతో రెండు దశల్లో చేపట్టనున్న ఈ పనులకు ఆయన చేతుల మీదుగా భూమిపూజ జరగనుంది.



ఈ కార్యక్రమంతో రాజధానిలో మరో ప్రతిష్ఠాత్మక నిర్మాణానికి అధికారికంగా శ్రీకారం చుట్టినట్లవుతుంది. విస్తరణ ప్రణాళిక ప్రకారం, మొదటి దశ పనులను రూ.140 కోట్లతో చేపట్టనున్నారు. ఇందులో భాగంగా రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ పటిష్టమైన ప్రాకారాన్ని నిర్మించనున్నారు. దీంతో పాటు ఏడంతస్తుల మహా రాజగోపురం, భక్తుల సౌకర్యార్థం ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం వంటివి నిర్మిస్తారు. ఆంజనేయస్వా మికి ప్రత్యేక ఆలయం, పవిత్ర పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ పనులను కూడా మొదటి దశలోనే పూర్తి చేస్తారు. వీటన్నింటి నిర్మాణానికి రూ.48 కోట్లు కేటాయించారు. ఇక రెండో దశ పనులను రూ.120 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. ఇందులో తిరుమల తరహాలో ఆలయ మాడ వీధులు, ఆలయానికి చేరుకునే అప్రోచ్ రోడ్లు, భక్తుల కోసం భారీ అన్నదాన కాంప్లెక్స్, యాత్రికులు బస చేసేందుకు విశ్రాంతి భవనం నిర్మిస్తారు. వీటితో పాటు అర్చకులు, ఆలయ సిబ్బంది నివాసం కోసం క్వార్టర్లు, పరిపాలనా భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ వంటి అత్యాధునిక సౌకర్యాలను కల్పించనున్నారు. ఇప్పటికే మొదటి విడత ఆలయ నిర్మాణం పూర్తికాగా, రేపటి శంకుస్థా పనతో రెండు, మూడో విడత పనులు ప్రారంభం కానున్నాయి. నాలుగో విడత పనులకు కూడా త్వరలోనే టెండర్లు పిలవనున్నారు.


**గత ప్రభుత్వ హయాంలో నిలిచిన పనులు**

రాజధాని అమరావతిని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో, తిరుమల శ్రీవారి ఆలయానికి ప్రతిరూపంగా కృష్ణా నది తీరాన 25.417 ఎకరాల్లో వెంకన్న ఆలయాన్ని నిర్మించాలని 2019కి ముందు టీడీపీ ప్రభుత్వం సంకల్పించింది. అయితే, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులు ముందుకు సాగలేదు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో, ఆగిపోయిన ఈ పనులకు మళ్లీ జీవం పోసి, వేగంగా పూర్తిచేయాలని నిర్ణయించింది.

# సూర్యలంక షాపులలోని వ్యాపారులకు మాజీ ఎమ్మెల్సీ అన్నం అండ



రాయల్ జర్నలిజం(బాపట్ల) నవంబర్ 26 : సూర్యలంక సముద్రతీరం అభివృద్ధి కార్యక్రమాల నేపథ్యంలో అక్కడి వ్యాపారుల జీవనోపాధికి నష్టం కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌ను భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ కోరారు. సూర్యలంక బీచ్‌లో ప్రస్తుతం ఉన్న షాపులు తొలగింపుపై వ్యాపారులు వ్యక్తం చేస్తున్న ఆందోళనలను తెలుసుకోవడానికి అన్నం సతీష్ స్వయంగా సూర్యలంకకు వెళ్లి వ్యాపారులతో మాట్లాడారు. వారి సమస్యలు, అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం, జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి షాపుదారుల తరపున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న షాపులను వెంటనే తొలగించకుండా, ముందుగా శాశ్వత షాపుల నిర్మాణం పూర్తి చేసి, అదే షాపుదారులకు నూతన షాపులు కేటాయించిన తర్వాతనే పాత షాపులను తొలగించాలని కోరారు. షాపుదారులు ప్రస్తుతం పంచాయతీకి చెల్లిస్తున్న అద్దె రేట్లను అదే విధంగా నూతన షాపులకూ కొనసాగించాలని సూచించారు. షాపుల వారి అసలు పరిస్థితులను తెలుసుకోవడానికి, స్థానిక సమస్యలను పూర్తిగా అధ్యయనం చేసే ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. గత 40 సంవత్సరాలుగా సూర్యలంక తీరప్రాంతంలో చిన్నచిన్న వ్యాపారాలతో జీవనం సాగిస్తున్న కుటుంబాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సూర్యలంక తీరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 97 కోట్లు మంజూరు చేయడం శుభపరి



ణామమని వ్యాఖ్యానిస్తూ, అభివృద్ధి పనుల్లో పేదల జీవనోపాధిని రక్షించే చర్యలు తప్పనిసరిగా ఉండాలని ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అభివృద్ధి పనులతో ఎవరి నివాస స్థలాలు ప్రభావితమైతే,



వారికి పక్కనే ప్రత్యామ్నాయ స్థలాలు చూపించి పునరావాసం కల్పించాలన్న అభ్యర్థనను కూడా చేశారు. ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్, కమిటీని ఏర్పాటు చేసి సమస్యలను పూర్తిగా పరిశీలించి, వ్యాపారులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీసులు

## సైబర్ క్రైమ్, ఎన్.డి.పిఎస్, శక్తి టీం, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు విలువైన సూచనలు



రాయల్ జర్నలిజం(బాపట్ల) నవంబర్ 26 : బాపట్ల జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, భద్రతపై అవగాహన పెంచేందుకు చేపట్టిన కార్యక్రమాలు వేగం పుంజించుకున్నాయి. జిల్లా ఎస్.పి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, బాపట్ల టౌన్ ఎస్.హెచ్.ఓ రాంబాబు నేతృత్వంలో బాపట్ల పట్టణంలోని బీమావారి పాలెం ప్రాంతంలో ఉన్న ఆక్స్ఫర్డ్ స్కూల్‌లో బుదవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాలు, వాటి నుంచి ఎలా అప్రమత్తంగా ఉండాలి, వ్యక్తిగత సమాచారం, ఓటీపీ, బ్యాంక్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని, ఫేక్ లింకులు, మోసపూరిత కాల్స్ గురించి వివరంగా తెలియజేశారు. సైబర్ భద్రత అనేది ప్రతి పౌరుడికి ముఖ్యమని, చిన్న వయసులోనే జాగ్రత్తలు అలవాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. అంతేకాకుండా, యూత్‌ను లక్ష్యంగా చేసుకొని వ్యాపిస్తున్న ఎన్.డి.పి.ఎస్ మత్తు పదార్థాల ప్రమాదాలు, వాటి వల్ల కలిగే శారీరక%-%మానసిక నష్టాలు, చట్టపరమైన శిక్షలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఇతరులను కూడా దూరంగా ఉంచేలా ప్రయత్నించాలని విద్యార్థులను అధికారులు ప్రోత్సహించారు. మహిళా భద్రత కోసం రూపొందించిన శక్తి టీం సేవలు, అత్యవసర సమయంలో ఎలా సంప్రదించాలి, హెల్ప్‌లైన్ నంబర్లు, అత్యవసర సందర్భాల్లో పోలీసు సహాయం ఎలా లభిస్తుంది వంటి అంశాలపై కూడా విద్యార్థులకు వివరించారు. మహిళలపై వేధింపులు, బాల్య వివాహాలు, స్కూల్-కాలేజ్ పరిసరాల్లో జరిగే అనైతిక చర్యలపై వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.



# స్వేచ్ఛ సమానత్వంతో ప్రతి పౌరుడు ముందుకు సాగాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) నవంబర్ 26 : జాతీయ ఐక్యత సమగ్రతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని విద్యార్థులు, ప్రజల్లోనూ పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ వి.కుమార్ తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. విద్యార్థులు, సభికులతో భారత రాజ్యాంగ పీఠిక ను కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అభివృద్ధి చెందుతున్న దేశం నడపడానికి రాజ్యాంగం ఎంతో కీలకమని కలెక్టర్ చెప్పారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలతోనే ప్రజలు సుభిక్షంగా ఉండేలా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని వివరించారు. ప్రజలు సంతోషం, స్వేచ్ఛగా జీవించడానికి ప్రాథమిక హక్కులను రాజ్యాంగం కల్పించిందన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే అతిపెద్ద రాజ్యాంగం కలిగిఉన్న భిన్నమైనది మన భారతదేశం అని వివరించారు. స్వేచ్ఛ సమానత్వంతో ప్రతి పౌరుడు ముందుకు సాగాలన్నారు. రాజధాని అమరావతిలో జరుగుతున్న మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో బాపట్ల జిల్లా నుంచి విద్యార్థులు పాల్గొనడం సంతోషాదాయకమన్నారు. రాజశేఖర్ అనే విద్యార్థి ప్రొటెం స్పీకర్ గా వ్యవహరించడానికి ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. విద్యార్థి దశలో కర్ణాటక రాష్ట్రంలో జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్ కు నేను ఎంపికయ్యానని తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలన్నారు. సామాజిక స్పృహ, అవగాహన కలిగి ఉండాలన్నారు. తోటి విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. రాజ్యాంగం విలువలను గుర్తించి పాటించడం శుభ పరిణామమని జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం తెలిపారు. విద్యార్థులంతా దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. స్వాతంత్ర్యం రాగానే దేశంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశేషంగా కృషి చేశారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు. వికసిత్త భారత్ దిశగా అడుగులు వేస్తోందని చెరుకుపల్లి మండలం జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదో తరగతి విద్యార్థిని శ్రావణ ప్రియ తెలిపారు. సుస్థిరాభివృద్ధి వైపు ఆంధ్రప్రదేశ్ శరవేగంతో పయనిస్తోందన్నారు. మేకింగ్ ఇండియా లక్ష్యంతో ప్రజాస్వామ్యంలో పాలకులు పనిచేస్తున్నారని వివరించారు. బయోటెక్నాలజీ, సాంకేతిక రంగం, పారిశ్రామిక రంగాలలో అనేక మైలురాళ్లను సాధిస్తుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో సుపరిపాలన అందిస్తూ మంచి పాలనను పాలకులు అందిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం ఏర్పడిన తర్వాత ప్రజలకు అన్ని హక్కులు లభించాయని చిన్నగంజాం మండలం పడవకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని తుషార చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తొలి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆమోదించిన విషయాలను వివరించారు. అనంతరం మాక్ పార్లమెంట్ కు ఎంపికైన 10 మంది విద్యార్థులను పతకాలు, అవార్డులతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఉపాధ్యాయులు సాదిక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో మాక్ పార్లమెంట్ కు ఎంపికై అమరావతికి వెళ్లిన వారిలో పి సహస్ర, ఎన్ వెంకట సూర్య మణికంఠ, కె ధనుష్, పి మోనిష్ జోయల్, జె భాగ్యశ్రీ, ఏ రాజశేఖర్, కె జెఫన్య ఉన్నారు. అలాగే జిల్లా స్థాయిలో ఎంపిక అవార్డు పొందిన వారిలో టి కళ్యాణి, ఎం ఏబేజు, జె లీలా శ్రీ లక్ష్మి, షేక్ చాందిని, షేక్ సమీరా, జి అక్షయ, టీ చంద్రహాసిని, ఎన్ యాస్మిన్, కె గీతిక మాధురి లు ఎంపికయ్యారని డి ఈ ఓ పురుషోత్తం తెలిపారు. అదే విధంగా ట్రాఫిక్ అవగాహనలో భాగంగా హెల్మెట్ వినియోగం, రోడ్డుపై నియమాలు పాటించడం, చిన్నారులు డ్రైవింగ్ చేయరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే జరిగే ప్రమాదాలు, చట్టపరమైన చర్యలను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల టౌన్ పోలీసు సిబ్బంది, శక్తి టీం సభ్యులు, ఆక్స్ఫర్డ్ స్కూల్ ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించి, పలు ప్రశ్నలు అడిగి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. సామాజిక భద్రత, మహిళా రక్షణ, మత్తు పదార్థాల నిర్మూలన, సురక్షిత రవాణాపై మరింత కార్యక్రమాలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో ఉద్యోగ, కార్మిక,రైతు, వ్యవసాయ కార్మిక హక్కుల పరిరక్షణకై ఉద్యమించాలి




పెంటపాడునవంబర్ 26, : రాజ్యాంగ స్ఫూర్తితో ఉద్యోగ, కార్మిక,రైతు, వ్యవసాయ కార్మిక హక్కుల పరిరక్షణకై ఉద్యమించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరుపు రంగారావు రైతు సంఘం జిల్లా నాయకులు చిర్ల పుల్లారెడ్డి పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం ఆమోదించిన రోజున దేశవ్యాప్త పిలుపు లో భాగంగా పెంటపాడు కార్మిక,రైతు,వ్యవసాయ కార్మికులు ఆధ్వర్యంలో స్థానిక పెంటపాడు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.అనంతరం లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి నశించాలని, ఉద్యోగ, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరుపు రంగారావు రైతు సంఘం జిల్లా నాయకులు చిర్ల పుల్లారెడ్డి. పెంటపాడు మండల నాయకులు బంకురు నాగేశ్వరరావు. సిఐటియు మండల కో కన్వీనర్ జె శ్యామల కుమారి మాట్లాడుతూ మన దేశంలో రాజ్యాంగ హక్కులను కాపాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.లేబర్ కోడ్లు, రైతు వ్యవసాయ నల్ల చట్టాలు,అధిక ధరలు, ప్రైవేటీకరణ పేరుతో కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం దేశ ప్రజలపై దాడి చేయడాన్ని ఖండించారు.భారత రాజ్యాంగాన్ని కాపాడాలని,రైతు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని,పట్టలకు గిట్టుబాటు ధర కల్పించాలని, పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్రం లో బిజెపి ప్రభుత్వం మేము అంబేద్కర్ వారుసులు మని చెప్పుతూనే అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ఎద్దేవా చేశారు. లేబర్ కోడ్లు అమలు చేయడం వలన కార్మికులకు ఎన్నో ప్రయోజనాలున్నాయని మాయ మాటలు చెబుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు వాటిని నిరోపించాలని,లేదంటే కార్మికులకు ఏ విధంగా నష్టం జరుగుతుందో మేము నిరూపిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సవాల్ విసిరారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలు గిట్టుబాటు ధరలు లేక, పెట్టుబడులు రాక ఆత్మహత్యలు చేసుకుంటే వాటిని నివారించాల్సింది పోయి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను దుయ్యబట్టారు. లేబర్ కోడ్లు అమలు చేయడం వలన ఉద్యోగులకు, కార్మికులకు పెద్ద ఎత్తున నష్టం చేకూరుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. బ్రిటిషు కాలం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 కోడ్లు గా అమలు చేయడాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్లు అమలు నోటిపై చేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే ప్రజలకు అచ్చేదిన్ తీసుకువస్తామని ప్రగల్భాలు పలికి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజలకు చచ్చేదిన్ తీసుకువచ్చారని ఎద్దేవా చేశారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను తన మిత్రులైన అంబానీ,అదానీ లకు దారాదత్తం చేస్తుందని ఆయన అన్నారు.దేశంలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగార ఫ్యాక్టరీ విశాఖ ఉక్కు అని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ఆయన అన్నారు.అటువంటి విశాఖ ఉక్కును కార్పోరేట్ లకు అప్పగించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయని,ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే మీ ప్రభుత్వాలు బంగాళాఖాతంలో కలిసిపోవడం ఖాయమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు.భారత రాజ్యాంగం స్ఫూర్తితో ఉద్యోగ, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజల హక్కులను రక్షించుకోవడానికి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రానున్న కాలంలో పోరాటాల ద్వారానే సమాధానం చెప్పాలని వారు అన్నారు. మరియు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాలు సభ్యులు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం కౌలు రైతులు సంఘం అంగన్వాడి ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.


# అభివృద్ధి చెందుతున్న దేశం నడపడానికి రాజ్యాంగం ఎంతో కీలకం

## బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం(బాపట్ల) నవంబర్ 26 : జాతీయ ఐక్యత,సమగ్రతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని విద్యార్థులు, ప్రజల్లోనూ పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. విద్యార్థులు, సభికుల తో భారత రాజ్యాంగ పీఠిక ను కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అభివృద్ధి చెందుతున్న దేశం నడపడానికి రాజ్యాంగం ఎంతో కీలకమని కలెక్టర్ చెప్పారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలతోనే ప్రజలు సుభిక్షంగా ఉండేలా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని వివరించారు. ప్రజలు సంతోషం, స్వేచ్ఛగా జీవించడానికి ప్రాథమిక హక్కులను రాజ్యాంగం కల్పించిందన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే అతిపెద్ద రాజ్యాంగం కలిగిఉన్న భిన్నమైనది మన భారతదేశం అని వివరించారు. స్వేచ్ఛ, సమానత్వంతో ప్రతి పౌరుడు ముందుకు సాగాలన్నారు. రాజధాని అమరావతిలో జరుగుతున్న మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో బాపట్ల జిల్లా నుంచి విద్యార్థులు పాల్గొనడం సంతోషాదాయకమన్నారు. రాజశేఖర్ అనే విద్యార్థి ప్రొటెం స్పీకర్ గా వ్యవహరించడానికి ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. విద్యార్థి దశలో కర్ణాటక రాష్ట్రంలో జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్ కు నేను ఎంపికయ్యానని తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలన్నారు. సామాజిక స్పృహ, అవగాహన కలిగి ఉండాలన్నారు. తోటి విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. రాజ్యాంగం విలువలను గుర్తించి పాటించడం శుభ పరిణామమని జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం తెలిపారు. విద్యార్థులంతా దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. స్వాతంత్ర్యం రాగానే దేశంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశేషంగా కృషి చేశారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు.వికసిత్త భారత్ దిశగా అడుగులు వేస్తోందని చెరుకుపల్లి మండలం జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదో తరగతి విద్యార్థిని శ్రావణ ప్రియ తెలిపారు. సుస్థిరాభివృద్ధి వైపు ఆంధ్రప్రదేశ్ శరవేగంతో పయనిస్తోందన్నారు. మేకింగ్ ఇండియా లక్ష్యంతో ప్రజాస్వామ్య ంలో పాలకులు పనిచేస్తున్నారని వివరించారు. బయోటెక్నాలజీ, సాంకేతిక రంగం, పారిశ్రామిక రంగాలలో అనేక మైలురాళ్లను సాధిస్తుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో సుపరిపాలన అందిస్తూ మంచి పాలనను పాలకులు అందిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం ఏర్పడిన తర్వాత ప్రజలకు అన్ని హక్కులు లభించాయని చిన్నగంజాం మండలం పడవకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని తుషార చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తొలి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆమోదించిన విషయాలను వివరించా రు.అనంతరం మాక్ పార్లమెంట్ కు ఎంపికైన 10 మంది విద్యార్థులను పతకాలు, అవార్డులతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఉపాధ్యాయులు సాదిక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో మాక్ పార్లమెంట్ కు ఎంపికై అమరావతికి వెళ్లిన వారిలో పి సహస్ర, ఎన్ వెంకట సూర్య మణికంఠ, కె ధనుష్, పి మోనిష్ జోయల్, జె భాగ్యశ్రీ, ఏ రాజశేఖర్, కె జెఫన్య ఉన్నారు. అలాగే జిల్లా స్థాయిలో ఎంపిక అవార్డు పొందిన వారిలో టి కళ్యాణి, ఎం ఏబేజు, జె లీలా శ్రీ లక్ష్మి, షేక్ చాందిని, షేక్ సమీరా, జి అక్షయ, టీ చంద్రహాసిని, ఎన్ యాస్మిన్, కె గీతిక మాధురి లు ఎంపికయ్యారని డి ఈ ఓ పురుషోత్తం తెలిపారు.


# రోడ్డు ప్రమాదాలు తగ్గించాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) నవంబర్ 26 : సంయుక్త కార్యచరణ వలన రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా తగ్గించగలిగితే ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నం కాకుండా కాపాడుగలుగుతామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని నామ్, జాతీయ రహదారులు 16, 216, 167(%ా%) ప్రతినిధులు, రోడ్డు ట్రాన్స్పోర్ట్, ఆర్ అండ్ బి అధికారులు, చీరాల, బాపట్ల, రేపల్లె డీఎస్పీలు, సంబంధిత హైవేల పరిధిలో ఉన్న పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ గారు రోడ్డు ప్రమాదాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన ఉద్దేశంతో ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.గత మూడు సంవత్సరాల్లో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన నివేదికను, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్న బ్లాక్ స్పాట్స్‌ను పీపీటీ ద్వారా తెరపై ప్రదర్శిస్తూ రాబోయే రోజులలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఆ ప్రదేశాల్లో తీసుకోవలసిన చర్యల గురించి జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఆ ప్రదేశాల్లో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు హెచ్చరిక బోర్డులను వాహనదారులకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. కొన్ని ప్రదేశాల్లో సరైన లైటింగ్ లేకపోవడంతో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అటువంటి ప్రదేశాల్లో లైటింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. బాటసారులు రోడ్డు మార్గాలను దాటే ప్రదేశాల్లో జీబ్రా క్రాసింగ్ లైన్లను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద స్కూల్ జోన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలు, పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడిపితే కలిగే అనర్థాలు, వాహనాలను క్రాస్ చేసే విధానం, ఏ సందర్భాల్లో వాహనాలను క్రాస్ చేయరాదు వంటి పలు రోడ్డు భద్రత నియమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి, ఆర్టీవో, హైవే అధికారులు సంయుక్తంగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఏర్పాటు చేసుకొని దానిని సమర్థవంతంగా అమలు చేస్తే రాబోయే రోజులలో జిల్లాలో 25 శాతం మేర రోడ్డు ప్రమాదాలను తగ్గించగలుగుతామని తెలిపారు.డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి.కే.పరంధామ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ డి.ప్రసాద్ రావు, రేపల్లె, బాపట్ల, చీరాల, సీసీఎస్ డీఎస్పీలు ఏ.శ్రీనివాసరావు, జి.రామాంజనేయులు, ఎం.డి.మోయిన్, పి. జగదీష్ నాయక్, నాన్ హైవే, జాతీయ రహదారి 16, జాతీయ రహదారి 216, జాతీయ రహదారి 167(A)ల అధికారులు, పోలీస్ స్టేషన్‌ల పరిధిలో జాతీయ రహదారులు ఉన్న సంబంధిత సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్**

హైదరాబాద్ నగరంలోని హిమాయత్‌నగర్‌లో గల ఆనంద కన్వెన్షన్ హాల్‌లో మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ సత్తూరు చంద్రకుమార్ గౌడ్ గారి సోదరుని కుమార్తె వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబ్‌నగర్ శాసనసభ్యులు శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు నూతన వధూవరులు చిరంజీవి శరణ్య చిరంజీవి ఉజ్వల్‌లను ఆశీర్వదించి, హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సమృద్ధి సంపదలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఓబేదుల్లా కొత్వాల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగం నాయక్, అవేజ్, అజ్మత్ అలీ, కుమార్ గౌడ్, అక్బర్ తదితర ప్రముఖులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# కొంపముంచిన హీటర్: రన్నింగ్ కారులో డ్రైవర్ సజీవదహనం



హైదరాబాద్ శివార్లలోని శామీర్‌పేట వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన భయానక ప్రమాదం జనాలను కలచివేసింది. రాత్రివేళ శామీర్‌పేట నుంచి ఘట్‌కేసర్ వైపు వెళ్తున్న కారు ఒక్కసారిగా మంటల్లో మునిగిపోవడంతో డ్రైవర్ అక్కడికక్కడే సజీవదహనమయ్యాడు. ప్రాథమిక దర్యాప్తులో బయటపడిన వివరాలు పరిస్థితిని మరింత విషాదకరంగా మార్చాయి. కారులో డ్రైవర్ హీటర్ ఆన్ చేసుకుని నిద్రపోవడం వల్లనే ప్రమాదం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. హీటర్ ఎక్కువసేపు ఆన్‌లో ఉండడంతో పెరిగిన వేడి కారణంగా కారులో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. తీవ్రంగా వ్యాపించిన మంటలతో నిద్రలేచిన డ్రైవర్ బయటపడేందుకు ప్రయత్నించినా కారు డోర్లు లోపల నుంచి తెరుచుకోకపోవడంతో బయటకు రాలేకపోయాడు. కొన్ని క్షణాల్లోనే అగ్నికి ఆహుతయ్యాడు. ఈ ఘటనలో మృతిచెందిన వ్యక్తిని హనుమకొండ ప్రాంతానికి చెందిన దుర్గాప్రసాద్‌గా పోలీసులు గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, సంఘటన స్థలాన్ని చేరుకున్న వారు తీవ్రంగా మృదులయ్యారు. ప్రమాదానికి కారణమైన హీటర్ వినియోగంపై పోలీసులు మరింత దర్యాప్తు చేపట్టారు. రాత్రి ఒంటరిగా ప్రయాణించే వారు వాహనాల్లో హీటర్ల వినియోగంపై జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. శామీర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ఈ హృదయ విదారక ప్రమాదం డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం, వాహనాల వెంటిలేషన్ సమస్యలు ఎంతటి ప్రమాదాలకు దారితీస్తాయో మరోసారి గుర్తు చేసింది.

# మానవత్వానికి జీవం పోసే మంథని మహానుభావుడు : 81 ఏళ్ల వసంతశర్మ సేవా యజ్ఞం



మనిషి వయసుతో శరీరం బలహీనపడొచ్చు, కానీ సేవ చేయాలన్న మనసు ఏ వయసులోనైనా దృఢంగానే ఉంటుంది. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన 81 ఏళ్ల వసంతశర్మ. తెల్లవారుజామునే లేచి తాజా పాలు తెప్పించుకోవడం, బిస్కెట్ల ప్యాకెట్లు సిద్ధం చేయడం%ఔ% ఇవన్నీ ఏదైనా తమ ఇంటి అవసరాల కోసం కాదు. తమ ఇంటి పక్కన ఉన్న మంథని సామాజిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు, వారి అటెండెంట్లకు ఉచితంగా పాలు, బిస్కెట్లు అందించడానికే. 2002లో తెలుగు ఉపాధ్యాయుడిగా ఉద్యోగవిరమణ చేసిన వసంతశర్మ, అప్పటి నుంచీ ఇరవై ఏళ్లకు పైగా ప్రతిరోజూ ఈ సేవను అచంచలంగా కొనసాగిస్తున్నారు. వయసు పెరుగుతున్నా, ఆరోగ్యం కొంత దెబ్బతిన్నా, ఆయన సేవ దృఢత మాత్రం మరింత పెరుగుతోంది. ఆసుపత్రి వైపు వెళ్లే సమయానికి అక్కడున్న వారంతా చిరునవ్వులు చిందిస్తూ%ఔ% "సారూ వచ్చారు%ఔ% ఇవాళ కూడా పాలు ఇస్తారు" అంటూ ఆనందపడతారు. తన చిన్ననాటి నుంచే మనుషులను సహాయపడడంలో ఆనందాన్ని కనుగొన్న వసంతశర్మ నెలకు సుమారు రూ. 20 వేల వరకు ఖర్చు చేసి ఈ సేవను కొనసాగిస్తున్నారు. "ఇక్కడికి వచ్చే వారు తమ ఇళ్ల సౌకర్యాల నుంచి వచ్చిన వాళ్లు కాదు. బాధలో ఉన్నవారికి ఒక గ్లాస్ పాలు అందితే నాకు కలిగే ఆనందం అమూల్యం" అని ఆయన ప్రశాంతంగా చెబుతారు. ఆయన సేవా భావాన్ని చూసి గ్రామస్తులే కాదు, ఆసుపత్రి సిబ్బందీ గౌరవంతో వసంతశర్మను 'మంథని మదర్ థెరిసా'గా పిలుస్తున్నారు. పింఛన్‌లో సగం దానం చేస్తూ, ప్రతిరోజూ శారీరకంగా సేవ చేయడం ఆయన జీవితంలో ఒక సహజపద్ధతిగా మారిపోయింది. వసంతశర్మ జీవితం చెప్పే సందేశం ఒకటే ు సేవ మనసులో ఉంటే వయస్సు, ఆరోగ్యం, డబ్బు%ఔ% ఏది కూడా అడ్డంకి కాదు. నేటి తరానికి ఆయన చూపుతున్న మానవత్వం నిజంగా ఒక మహత్తర పాఠం.

# కలిసొచ్చిన రిజర్వేషన్లకు నడిచొచ్చిన పదవులు




రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైన తరుణంలో, వికారాబాద్ జిల్లాలోని బషీరాబాద్ మండలం మంతన్ గౌడ్ గ్రామం మాత్రం ప్రత్యేక దృష్టిని ఆకర్షిస్తోంది. కారణం ు ఈ గ్రామంలో సర్పంచ్ పదవి సహా రెండు వార్డు మెంబర్ పదవులు ఇప్పటికే 'ముందే ఖరారు' అయినట్టుగా కనిపించడం. ఇది ఏకగ్రీవ ఒప్పందం వల్ల కాదుబీ ఈసారి రిజర్వేషన్లు ఒకే కుటుంబానికి వరసగా కలిసొచ్చిన అదృష్టం కారణం. మంతన్ గౌడ్ గ్రామంలో మొత్తం 494 మంది ఓటర్లు, ఎనిమిది వార్డులు ఉన్నాయి. ఈసారి సర్పంచ్ పదవిని ఎస్టీ జనరల్‌కు రిజర్వ్ చేశారు. అలాగే ఎనిమిదిలో రెండు వార్డుల్లో ఒకదాన్ని ఎస్టీ జనరల్‌కి, మరొకదాన్ని ఎస్టీ మహిళకు కేటాయించారు. అయితే గ్రామంలో ఒకే ఒక్క ఎస్టీ కుటుంబం ఉన్నందున, ఈ మూడు పదవులు కూడా ఆటోమేటిక్‌గా అదే కుటుంబానికి చేరే పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో ఉన్న ఏకైక ఎస్టీ కుటుంబం భీమప్ప%-%వెంకటమ్మ దంపతులది. బుట్టలు అల్లుతూ జీవనోపాధి కొనసాగిస్తున్న ఈ కుటుంబానికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కోడళ్లు ఉన్నారు. వీరందరూ ఓటుహక్కు కలిగిన ఆరుగురు సభ్యులు. కుమారులు ఇద్దరూ హైదరాబాద్‌లో ఆటో నడుపుతూ జీవిస్తున్నారు. సర్పంచ్ రిజర్వేషన్ ఎస్టీ జనరల్‌గా పడటంతో వారిలో ఎవరో ఒకరు సర్పంచ్ పదవి చేపట్టడం ఖాయం. గ్రామంలో మరెవరూ ఎస్టీ వర్గానికి చెందకపోవడంతో పోటీ అవకాశం లేకుండా పోయింది. అదే విధంగా ఎస్టీ సాధారణ వార్డు, ఎస్టీ మహిళా వార్డుల్లో కూడా ఈ కుటుంబం సభ్యులే పోటీ చేసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. భీమప్ప మాట్లాడుతూ, "గ్రామస్థులందరం కలిసి నిర్ణయం తీసుకుంటాం. మా కుటుంబం నుంచి ఎవరు సర్పంచ్, ఎవరు వార్డు సభ్యులుగా ఉండాలో పరస్పరం మాట్లాడుకుని నిర్ణయిస్తాం. మాది కలిసిమెలిసి ఉండే కుటుంబం%ఔ% పదవులను కూడా సంతోషంగా పంచుకుంటాం" అని చెప్పారు. గత సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఇక్కడ సర్పంచ్ పదవి ఎస్సీ రిజర్వేషన్ కాగా, అప్పటి ఎస్టీ రిజర్వ్ చేసిన రెండు వార్డు స్థానాల్లో భీమప్ప పెద్ద కుమారుడు, పెద్ద కోడలు సభ్యులయ్యారు. ఇప్పుడు రిజర్వేషన్లు మరింత అనుకూలంగా రావడంతో, ఈసారి మూడు ముఖ్యమైన స్థానాలు ఒకే కుటుంబంలోనే నిలిచిపోవడం గ్రామంలో హాట్ టాపిక్‌గా మారింది. గ్రామస్తులు కూడా "ఈసారి మంతన్ గౌడ్‌లో సర్పంచ్ ఎవరో ఎన్నికలకన్నా ముందే నిర్ణయమైపోయింది" అంటూ వ్యాఖ్యానిస్తున్నారు.

# వావిలాలపల్లిలో అరుదైన అతిథి హల్‌చల్ : కథల్లో మాత్రమే వినిన నక్క ప్రత్యక్షం



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వావిలాలపల్లిలో రెండు రోజులుగా తిరుగుతోన్న ఓ అరుదైన వన్యజీవి ప్రజల్లో ఆసక్తి రేకెత్తించింది. జానపద కథల్లో, పురాణాల్లో మాత్రమే విన్న నక్కను గ్రామంలో ప్రత్యక్షంగా చూడటం స్థానికులకు విశేష అనుభూతిని కలిగించింది. పట్టణ ప్రాంతంలో అకస్మాత్తుగా కనిపించిన ఈ జంతువు గ్రామంలో పెద్ద చర్చగా మారింది. గత రెండు రోజులుగా వావిలాలపల్లిలోని ఒక సోలార్ విద్యుత్ కార్యాలయం పరిసరాల్లో ఈ జంతువు తిరుగుతూ కనిపిస్తోంది. మొదట స్థానిక ఉద్యోగులు దీన్ని పిల్లి అనుకుని ఆహారం, నీళ్లు పెట్టారు. చిన్నదిగా, బలహీనంగా కనిపించడం వల్ల ఎవరికీ అనుమానం రాలేదు. అయితే దగ్గరగా గమనించిన కొంతమంది ఇది సాధారణ జంతువు కాదని గుర్తించారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకుని పరిశీలించగా, అది నిజంగానే నక్క అని నిర్ధారించారు. దాన్ని పట్టుకునే ప్రయత్నం చేసినా, నక్క చాకచక్యంగా తప్పించుకుని శివారు ప్రాంతం వైపు పరారైంది. ఆకలి లేదా దాహంతో జనావాసాల వైపు చేరి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. గ్రామస్తులు భయపడాల్సిన అవసరం లేదని, జంతువును వెంబడించవద్దని సూచించారు. నక్కను ప్రత్యక్షంగా చూడటం ఇదే మొదటిసారి అని వావిలాలపల్లి ప్రజలు చెబుతున్నారు. చాలామంది తమ సెల్‌ఫోన్లలో దాన్ని చిత్రీకరించి సోషల్ మీడియాలో పంచుకోవడంతో వీడియోలు వైరల్ అవుతున్నాయి. నక్క ఇంటికి వస్తే మంచి జరుగుతుందని ప్రజల్లోని పూర్వ నమ్మకాల కారణంగా సోలార్ కార్యాలయం యజమాని జలేందర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. తమ వ్యాపారానికి ఇది శుభ సూచకంగా భావిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. ప్రాంతంలో కొండలు, గుట్టలు తగ్గిపోవడం, వన్యప్రాణుల నివాసాలు తగ్గిపోవడంతో, ఆహారం కోసం జంతువులు మానవ ప్రాంతాలకు చేరుతున్నాయని స్థానికులు భావిస్తున్నారు. వావిలాలపల్లిలో నక్క ప్రత్యక్షం గ్రామంలో అరుదైన సంఘటనగా మారి, ప్రజలు ఇంకా ఆ అనుభవాన్ని చర్చించుకుంటూనే ఉన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**వరంగల్, నవంబర్ 26**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా, ఆత్మీయ వాతావరణంలో నిర్వహించారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని పోలీస్ సిబ్బందిలో మరింత బలపరిచే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా అదనపు డీసీపీ భీంరావ్ రాంజీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అధికారులు, సిబ్బంది అందరితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించి, దేశ ఐక్యత, సమగ్రతతో పాటు రాజ్యాంగ పరిరక్షణకు అంకితమయ్యేలా ప్రతిజ్ఞ చేయించారు. మాట్లాడుతూ అదనపు డీసీపీ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌కు రాజ్యాంగమే బలమైన పునాదిగా నిలిచిందన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే మూలసూత్రాలపై ఆధారపడి రూపొందిన రాజ్యాంగం దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తుందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని కేవలం చట్ట గ్రంథంగా మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడి జీవన విధానంగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకంగా పోలీస్ శాఖ ప్రజల నమ్మకంతో పనిచేసే విభాగమని, అందువల్ల రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టడం పోలీసు సిబ్బందికి మరింత బాధ్యతగా మారుతుందన్నారు. చట్ట పరిరక్షణతో పాటు మానవ హక్కుల గౌరవం, న్యాయసూత్రాల అమలు ద్వారా దేశ అభివృద్ధికి పోలీసులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు డీసీపీలైన ప్రభాకర్ రావు, బాలస్వామి సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీలైన జితేందర్ రెడ్డి, జాన్ నర్సింహులు, డేవిడ్ రాజు, నాగయ్య, గిరికుమార్, సురేంద్ర, ఏఓ సంపత్ కుమార్‌తో పాటు ఆర్‌ఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు మరియు పరిపాలనా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం పోలీస్ సిబ్బందిలో రాజ్యాంగ గౌరవం, ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరింత బలపరిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు

# అత్తింటి వేధింపులకు అల్లుడు బలి : వెల్దుర్తిలో విషాదం



మెదక్ జిల్లా వెల్దుర్తిలో అత్తింటి వేధింపులు, దాంపత్య కలహాలు కలసి యువకుడి ప్రాణాలు తీసిన విషాద ఘటన వెలుగులోకి వచ్చింది. వేరే కాపురం పెట్టాలని భార్య తరచూ ఒత్తిడి చేయడం, అత్తమామల నుంచి వస్తున్న వేధింపులతో తీవ్ర మనస్తాపానికి గురైన హరిప్రసాద్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశాడు. చికిత్స పొందుతున్న సమయంలో అతడు ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబంలో శోకసంద్రము నెలకొంది. మూలాల ప్రకారం, హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్టకు చెందిన హరిప్రసాద్‌కు మూడు సంవత్సరాల క్రితం జగిత్యాల జిల్లా మెట్పల్లికి చెందిన లిపూజలితో వివాహం జరిగింది. ఇద్దరికీ రెండేళ్ల చిన్నారి ఉంది. అయితే వివాహం జరిగిన కొద్దికాలంలోనే పూజ, ఆమె తల్లిదండ్రులు వేరుగా కాపురం పెట్టాలని హరిప్రసాద్ మీద ఒత్తిడి తెచ్చినట్లు కుటుంబసభ్యులు చెబుతున్నారు. ఒత్తిళ్లతో తరచూ గొడవలు జరిగి, చిన్నారిని తీసుకుని పూజ తన పుట్టింటికి వెళ్లిపోవడం అలవాటైపోయింది. దీనితో దాంపత్య జీవితం మరింతగా దెబ్బతింది. ఈ నెల 2న పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. పంచాయితీలోనే పూజ తల్లి, ఇతర బంధువులు హరిప్రసాద్‌కు దుర్భాషలు పలికి, 'విషం తాగుకుని చనిపో' అనే స్థాయిలో అవమానించారని మృతుడి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పంచాయితీ అనంతరం పూజ కుమార్తెను తీసుకుని వెల్దుర్తిలోని తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లిపోయింది. ఈ వేధింపులతో మానసిక ఒత్తిడికి లోనైన హరిప్రసాద్, ఈ నెల 18న వెల్దుర్తిలోని పూజ తల్లిదండ్రుల ఇంటి ముందు పురుగుల మందు తాగి కుప్పకూలిపోయాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు అతడిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మంగళవారం అతడు మృతిచెందాడు. తన కుమారుడి మృతికి పూజతో పాటు ఆమె తల్లిదండ్రులు వరలక్ష్మి, కిషన్ మరియు బంధువులు రామాంజనేయులు, కిరణ్, శ్రీవాణి కారణమని హరిప్రసాద్ తండ్రి మల్లేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది. యువకుడి ఆత్మహత్య స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగించింది. కుటుంబసభ్యులు, గ్రామస్థులు మృతుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అత్తింటి వేధింపులు యువ దాంపత్యాలను ఎంతగా దెబ్బతీస్తున్నాయో ఈ ఘటన మరోసారి స్పష్టమైందని పలువురు బాధ వ్యక్తం చేస్తున్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# తెలంగాణలో కొత్త నేషనల్ హైవేలు.. కలెక్టర్ల చేతిలో కీలక బాధ్యత..!

తెలంగాణలో కొత్తగా నిర్మించబోయే నేషనల్ హైవేలకు భూసేకరణ పెద్ద తలనొప్పిగా మారింది. టెండర్లు పూర్తయినా.. కొన్ని చోట్ల భూములు దక్కక పనులు ఆగిపోతున్నాయి. సీఎం ఆదేశించినా, కలెక్టర్లు వేగంగా స్పందించడం లేదని తెలుస్తోంది. పరిహారం, మార్గం మార్పు, విద్యుత్ లైన్లు, అటవీ అనుమతులు వంటి సమస్యలతో ప్రాజెక్టులు ఆలస్యమై, ఖర్చు పెరిగిపోతోంది.తెలంగాణలో కొత్తగా నిర్మించనున్న, నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల ప్రాజెక్టులకు భూసేకరణ పెద్ద అడ్డంకిగా మారింది. ఇప్పటికే టెండర్లు పూర్తయి పనులు ప్రారంభమైనప్పటికీ.. కొన్ని ప్రాంతాలలో భూములను స్వాధీనం చేసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ పనులు చేపట్టాలంటే.. రాష్ట్ర ప్రభుత్వం మొదటగా భూసేకరణ చేసి ఆ భూములను ఎన్‌హెచ్‌ఏఐకి అప్పగించాల్సి ఉంటుంది. ఈ సమస్య ఇటీవల జరిగిన జాతీయ రహదారుల ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో ప్రధాన చర్చాంశంగా మారింది.భూసేకరణలో నెలకొన్న జాప్యాన్ని దృష్టిలో ఉంచుకుని.. జిల్లాల కలెక్టర్లు ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి, భూములను వేగవంతంగా అప్పగించాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో భూసేకరణ ప్రక్రియ ఆశించిన వేగంతో జరగడం లేదని తెలుస్తోంది. ఆర్మూర్- జగిత్యాల రహదారి, మహబూబ్‌నగర్- గూడెబల్లూర్ నేషనల్ హైవే, జగిత్యాల- కరీంనగర్ నేషనల్ హైవే జగిత్యాల- మంచిర్యాల రహదారికి భూసేకరణ ప్రధాన సమస్యగా మారింది. భూసేకరణతో పాటు, మరిన్ని ఇతర సమస్యలు కూడా రహదారి పనులకు అడ్డంకిగా మారి.. ప్రాజెక్టులు ఆగిపోయే ప్రమాదం ఏర్పడుతోంది. భూసేకరణపై ప్రజలు కోర్టులలో, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసులు వేశారు. పరిహారం, మార్గం మార్పు వంటి అంశాలపై స్థానికుల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. రహదారి మార్గంలో ఉన్న విద్యుత్తు వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటి వాటిని తరలించడంలో ఆలస్యం జరుగుతోంది. అటవీ ప్రాంతాలలో పనులు చేపట్టడానికి అవసరమైన అనుమతులు పొందడంలోనూ జాప్యం జరుగుతోంది.

# సంక్రాంతికి ఊరెళ్లేవారికి అలర్ట్..

## ఫ్లైట్ టికెట్‌తో పోటీ పడుతున్న బస్ ఛార్జీలు.. ఏకంగా రూ.7000

హైదరాబాద్: సంక్రాంతి పండుగ సమీపిస్తున్న వేళ సొంతూళ్లకు వెళ్లేవారికి ప్రయాణం ఆర్థికంగా పెను భారంగా మారనుంది. ఆర్టీసీ, రైళ్లలో టికెట్లు దొరకని పరిస్థితి నెలకొంది. ప్రైవేట్ ట్రావెల్స్ టికెట్ ధరలు విమాన ఛార్జీలను మించిపోతున్నాయి. పండుగ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని ప్రైవేట్ ఆపరేటర్లు దోపిడీకి పాల్పడుతున్నారు. కొన్ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో జనవరి 9న స్లీపర్ బస్ టికెట్ ఏకంగా రూ.6999 ఉండటం గమనార్హం. ఆ వివరాలు..సంక్రాంతి తెలుగు వారికి పెద్ద పండగ. పండగ మూడు రోజులు ప్రతి ఇల్లు పిల్లాపాపలతో, బంధు మిత్రులతో కళకళలాడుతుంటుంది. విద్య, ఉద్యోగం, ఉపాధి నిమిత్తం ఎక్కడెక్కడో ఉన్న వారు సైతం పండగ పూట ఇంటికి వెళ్లాలని.. సొంతూళ్లో సంతోషంగా గడపాలని భావిస్తారు. వ్యయప్రయాసాలకోర్చి మరి సంక్రాంతికి ఊరికి చేరుకుంటారు. అయితే సంక్రాంతి పండుగ సందర్భంగా బస్సులు, రైళ్లో ఉండే రద్దీ గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఈ తలనొప్పి అంతా ఎందుకు.. ప్రైవేట్ ట్రావెల్స్‌లో వెళ్దామని భావిస్తే మాత్రం జేబుకు చిల్లు పడుతుంది.ప్రైవేట్ బస్ టికెట్ ధరలు.. ఫ్లైట్ టికెట్లతో పోటీ పడుతున్నాయి. ఓ కుటుంబంలో ఐదుగురు సభ్యులుంటే.. వారంతా ప్రైవేట్ బస్సులో ఊరికి చేరుకోవాలంటే.. ఒక్కరికి రూ.7 వేల చొప్పున మొత్తం 35 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. ప్రైవేట్ ట్రావెల్స్ ఈస్థాయిలో టికెట్ రేట్లు పెంచి ప్రయాణికులను భయపెడుతున్నాయి.సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లాలనుకునేవారికి ఈసారి భారీగానే ఖర్చు అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఆర్టీసీ బస్సులు, రైళ్లలో దాదాపు టికెట్లు దొరకని పరిస్థితి నెలకొంది. ఇదే అదునుగా పలు ప్రైవేటు బస్సుల యజమానులు అందినకాడికి దండుకోవడానికి రెడీ అవుతున్నారు. సంక్రాంతికి సొంతూరు వెళ్లాలనుకునేవారి సెంటిమెంట్‌ను అవకాశంగా తీసుకుని.. బస్ ఛార్జీలను విపరీతంగా పెంచుతున్నారు.సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ నుంచి విశాఖట్నం, విజయవాడ, రాజమహేంద్రవరం వంటి సిటీలకు వెళ్లే రైళ్లు, ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో టికెట్లు పూర్తిగా అయిపోయాయి. పండగ రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక రైళ్లు, బస్సులను ప్రకటిస్తారని భావిస్తున్నప్పటికీ.. దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.దీంతో ఈ పరిస్థితులను ప్రైవేటు ఆపరేటర్లు అనుకూలంగా మలుచుకుంటున్నారు.సంక్రాంతి పండగ 13, 14 (మంగళ, బుధవారాల్లో)తేదీల్లో వస్తుంది. పండగకు ముందు వీకెండ్ వస్తుండటంతో.. జనవరి 9,10 తేదీల్లో భారీ డిమాండ్ ఉంది. ఆ తర్వాత రోజుల్లో కూడా విపరీతమైన రద్దీ ఉన్నా.. చాలా మంది మాత్రం ఈ రెండు రోజుల్లో ప్రయాణాలు పెట్టుకుంటున్నారు. దీంతో ఈ రెండు రోజుల్లో ప్రైవేటు బస్సుల ఆపరేటర్లు ఛార్జీలను భారీగా పెంచుతున్నారు. దీనిలో భాగంగా ఈ రెండు రోజుల్లో హైదరాబాద్-విశాఖపట్నం వెళ్లాలనుకుంటే.. ఆర్టీసీలో టికెట్ ధర రూ.1,880గా ఉంది. అదే ప్రైవేటు ట్రావెల్స్ విషయానికి వస్తే స్లీపర్ బస్సులో రూ.5 వేల నుంచి రూ.6,999 ఉంది. ఇదిలా ఉంటే జనవరి 9న హైదరాబాద్-విశాఖపట్నం విమాన టికెట్ ధరే కాస్త తక్కువగా ఉంది. ఫ్లైట్ టికెట్ రూ.6,500 వరకు ఉంది. ఈలెక్కన జనవరి 9న ఓ ఐదుగురు సభ్యులున్న ఓ కుటుంబం విశాఖపట్నం వెళ్లాలంటే రూ.30 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇది ప్రయాణికులకు పెను భారమే అని చెప్పవచ్చు

# ట్రాఫిక్ చలానాలపై డిస్కౌంట్లు.. హైకోర్టు కీలక ఆదేశాలు




హైదరాబాద్: ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రభుత్వం తరచుగా ఇచ్చే రాయితీలపై హైకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ రాయితీలు క్రమశిక్షణారాహిత్యాన్ని పెంచుతాయని, చట్టపరమైన పరిణామాల పట్ల భయాన్ని తగ్గిస్తాయని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ-చలానా వ్యవస్థలో మార్పులు చేసి, ఉల్లంఘన వివరాలను స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించింది.తెలంగాణలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించిన తర్వాత, వాటిపై ప్రభుత్వం తరచుగా రాయితీలు ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. వాహనాల రకాన్ని బట్టి 75 నుంచి 25 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తుంటారు. పేరుకుపోయిన పెండింగ్ చలాన్ల బకాయిలను రికవరీ చేసుకునేందుకు ప్రభుత్వం అప్పుడప్పుడు డిస్కౌంట్లు ఇస్తుంటుంది. ఇలా డిస్కౌంట్లు ప్రకటించడంపై హైకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ రాయితీలు ఇవ్వడం వలన చట్టపరమైన పరిణామాల పట్ల ప్రజల్లో ఉన్న భయం, గౌరవం బలహీనపడతాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. ముఖ్యంగా.. రాయితీలు ట్రాఫిక్ క్రమశిక్షణారాహిత్యాన్ని మరింత పెంచుతాయని, ప్రజలు నిబంధనలను ఉల్లంఘించినా ఏదో ఒక దశలో రాయితీ లభిస్తుందనే భావన పెరిగే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది.జస్టిస్ ఎన్.వి. శ్రవణ్‌కుమార్ విచారణ చేపట్టిన ఈ కేసులో.. ఈ-చలానా వ్యవస్థలో అత్యవసరంగా మార్పులు చేయాల్సిన అవసరం ఉందని హైకోర్టు ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ట్రాఫిక్ ఉల్లంఘన జరిగినప్పుడు అది ఏ చట్టంలోని ఏ సెక్షన్ కింద ఉల్లంఘనగా పరిగణించబడిందనే వివరాలను చలానా జారీ సమయంలో స్పష్టంగా పొందుపరచగలిగే వ్యవస్థను అభివృద్ధి చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు తీసుకున్న చర్యలు, వ్యవస్థ అభివృద్ధి ఏ దశలో ఉందో సమగ్ర నివేదికను డిసెంబర్ 9వ తేదీలోగా సమర్పించాలని హైకోర్టు హోంశాఖను ఆదేశించింది. ఈ సాంకేతిక మెరుగుదల కేంద్ర మోటారు వాహన నిబంధన 167 ప్రకారం తప్పనిసరి అని న్యాయమూర్తి గుర్తు చేశారు.హైదరాబాద్ తార్నాకకు చెందిన వి.రాఘవేంద్రాచారి అనే వ్యక్తి బైక్‌పై ట్రిపుల్ రైడింగ్ చేసినందుకు విధించిన రూ.1200 జరిమానాను సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్ విచారించిన న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 1988 మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 128 రెడ్‌విత్ 177 ప్రకారం ట్రిపుల్ రైడింగ్‌కు కేవలం రూ.100 నుంచి రూ.300 మాత్రమే జరిమానా విధించాల్సి ఉంటుందని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. 2019లో కేంద్రం చేసిన చట్ట సవరణలను తెలంగాణ ప్రభుత్వం ఇంకా అమలులోకి తీసుకురాకపోవడంతో పాత నిబంధనల ప్రకారమే చలానాలు విధించాలని వాదించారు. అంతేకాక, చట్టంలోని ఏ నిబంధన కింద ఉల్లంఘన జరిగింది అనే వివరణ చలానాలో లేకపోవడం కూడా చట్ట విరుద్ధమని తెలిపారు.అందుకు ప్రతిస్పందనగా.. హోంశాఖ తరఫు న్యాయవాది మహేశ్ రాజె ప్రస్తుత చలానా వ్యవస్థలో చట్ట నిబంధనలతో సహా పూర్తి వివరాలు పొందుపరచడానికి సాంకేతికంగా వీలుకావడం లేదని కోర్టుకు వివరించారు. అయినప్పటికీ, అధికారులు నిబంధనలతో చలానా జారీ చేసే విధంగా వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. సెక్షన్ 184 కింద జరిమానా రూ.1000 ఉన్నప్పుడు, పిటిషనర్‌కు రూ.1200 ఎలా విధించారనే అంశంపై కూడా లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, తదుపరి విచారణను వాయిదా వేశారు.

# బెట్టింగులకు బానిసై రూ.80 లక్షల అప్పు.. రివాల్వర్ అమ్మేసి, రికవరీ బంగారం తాకట్టు పెట్టిన ఎస్సై..!




హైదరాబాద్: అంబర్‌పేట్ క్రైమ్ ఎస్సై భానుప్రకాష్ అక్రమాలు పోలీసు శాఖ ప్రతిష్టను దిగజార్చుతున్నాయి. కేసుల్లో స్వాధీనం చేసుకున్న సొత్తును, ప్రభుత్వం కేటాయించిన 9%వీవీ% రివాల్వర్‌ను అమ్మేసుకున్నాడని ప్రచారం జరుగుతోంది. బెట్టింగ్ వ్యసనంలో రూ.70 లక్షలు పోగొట్టుకుని అప్పులు తీర్చడానికే ఈ నేరాలకు పాల్పడ్డాడని తెలుస్తోంది. ప్రస్తుతం భానుప్రకాష్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ ఎస్సైగా పని చేస్తున్న భానుప్రకాష్ వ్యవహారం ప్రస్తుతం హాట్ టాఫిక్‌గా మారింది. ఎస్సై చేసిన అక్రమాలు పోలీసు శాఖ ప్రతిష్టను తీవ్రంగా దిగజార్చే విధంగా ఉన్నాయి. క్రైమ్ కేసులను ఛేదించాల్సిన ఎస్సై.. తాను దర్యాప్తు చేసిన కేసుల్లో స్వాధీనం చేసుకున్న సొత్తును కాజేయడమే కాకుండా.. ప్రభుత్వం కేటాయించిన 9%వీవీ% రివాల్వర్‌ను సైతం అమ్మేసుకున్నాడనే ప్రచారం పోలీసు వర్గాల్లో కలకలం సృష్టిస్తోంది. ఎస్సైకి కేటాయించిన కీలకమైన సర్వీస్ పిస్టల్ కనిపించకుండా పోవడంపై పోలీసు ఉన్నతాధికారులు విషయాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకున్నారు. ప్రస్తుతం భానుప్రకాశ్‌ను అదుపులోకి తీసుకుని టాస్క్‌ఫోర్స్ పోలీసులు విచారణ చేపట్టారు. ఈ రివాల్వర్‌ను రాయలసీమలోని ఏదైనా ముఠాలకు లేదా ఇతర నేరగాళ్లకు విక్రయించాడా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. 2020 బ్యాచ్‌కు చెందిన భానుప్రకాష్.. అంబర్‌పేట్ పీఎస్‌లో క్రైమ్ ఎస్సైగా పనిచేస్తూ ఇటీవల ఒక 4 తులాల బంగారం చోరీ కేసు దర్యాప్తు చేపట్టాడు. ఈ కేసులో బంగారాన్ని రికవరీ చేసినప్పటికీ.. బాధితులకు ఆ సొత్తును అప్పగించలేదు. బదులుగా వారికి త్వరలో బంగారం ఇస్తానని నమ్మబలికి లోక్ అదాలత్‌లో కేసును క్లోజ్ చేయించాడు. కేసు క్లోజ్ అయిన తర్వాత కూడా బంగారం ఇవ్వకుండా దానిని తాకట్టు పెట్టుకున్నాడు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో వెంటనే అతనిపై కేసు నమోదు చేసి సస్పెండ్ చేశారు.భానుప్రకాష్ తన విధులను సరిగా నిర్వర్తించలేదని.. తరచుగా సెలవులు పెడుతూ గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నానని తోటి ఉద్యోగులకు చెప్పేవాడని విచారణలో తేలింది. ఈ సమయంలోనే అతడు బెట్టింగ్ వ్యసనంలో పడిపోయి దాదాపు రూ.70 లక్షల నుంచి రూ.80 లక్షల వరకు పోగొట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ అప్పులు తీర్చడానికి డబ్బు అవసరమవ్వడంతోనే భానుప్రకాష్ క్రిమినల్ చర్యలకు పాల్పడ్డాడని రికవరీ చేసిన సొత్తును కాజేశాడని సమాచారం.సస్పెండ్ అయిన తర్వాత భానుప్రకాష్ ఇటీవల అంబర్‌పేట్ పీఎస్‌కు వచ్చి తనకు ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-2 ఉద్యోగం వచ్చిందని ఇక్కడి నుంచి వెళ్లిపోతున్నానని తోటి సిబ్బందికి చెప్పాడు. స్టేషన్‌లో తన వస్తువులు తీసుకోవడానికి వచ్చినట్లు నమ్మించాడు. అనంతరం స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వద్దకు వెళ్లి తన డ్రాలో పెట్టిన 9%వీవీ% పిస్టల్ కనిపించడం లేదని.. సీసీటీవీ కెమెరాలు చూడాలని కోరాడు. ఉన్నతాధికారుల సమక్షంలో డ్రాను పరిశీలించగా.. బుల్లెట్లు మాత్రమే దొరికాయి, కానీ పిస్టల్ కనిపించలేదు. ఈ సంఘటనతో పిస్టల్ మిస్సింగ్ మిస్టరీ వెలుగులోకి వచ్చింది.సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా.. భానుప్రకాష్ రికవరీ చేసిన 4 తులాల బంగారాన్ని డ్రాలో పెట్టి ఆ తర్వాత వాటిని తీసుకెళ్లిన దృశ్యాలు లభ్యమయ్యాయి. అయితే గన్ గురించి మాత్రం తనకు తెలియదని, డ్రాలోనే పెట్టానని భానుప్రకాష్ విచారణలో చెబుతున్నట్లు సమాచారం. అధికారులు అధికారికంగా దీనిని ధ్రువీకరించలేదు. రివాల్వర్ లభించిన తర్వాతే మీడియా ముందుకు వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతానికి రికవరీ సొత్తును కొట్టేసినందుకు భానుప్రకాశ్‌పై అంబర్‌పేట్ పోలీసులు కేసు నమోదు చేశారు.


# తెలంగాణ హైకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు.. 'ఇదే కొనసాగితే రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుంది'

హైదరాబాద్: తెలంగాణలో మద్యం దుకాణాలు, బార్ల సంఖ్య రోజు రోజుకు భారీగా పెరుగుతోందని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. మద్యం దుకాణాల పెరుగుదల ఇలానే కొనసాగితే రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుందని వ్యాఖ్యానించింది. నివాసాల మధ్య మద్యం దుకాణాల ఏర్పాటుపై దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. మద్యం షాపుల నియంత్రణపై తమకు పూర్తి అధికారాలు లేవని, అయినా విధానపరమైన నిర్ణయం తీసుకునే వరకు ఆదేశాలు జారీ చేస్తామని కోర్టు స్పష్టం చేసింది.తెలంగాణ హైకోర్టు తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్ల సంఖ్య పెరుగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేసిన హైకోర్టు.. ఈసందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో ఇదే వేగంతో మద్యం దుకాణాల సంఖ్య పెరిగితే.. త్వరలోనే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుందని వ్యాఖ్యానించింది. అయితే రాష్ట్రంలో మద్యం వినియోగం, దుకాణాల సంఖ్య విషయంలో హైకోర్టు పాత్ర చాలా తక్కువ అని కోర్టు తెలిపింది. అసలింతకు కోర్టు ఈ వ్యాఖ్యలు ఎందుకు చేసింది అంటే.. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యనారాయణ కాలనీలో నివాసాల మధ్య మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేశారు. దీనిపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మద్యం దుకాణాన్ని అక్కడి నుంచి తరలించాలని సూచించారు. కానీ వారి మాటలను ఎవరూ పట్టించుకోలేదు. దీంతో కాలనీ వాసులు ఈ అంశంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్‌ని విచారించిన జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో ఇలా ఇష్టానుసారంగా మద్యం దుకాణాలను పెంచుకుంటూ పోతే.. త్వరలోనే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరు పెట్టల్సి వస్తుందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.అలానే రాష్ట్రంలో మద్యం షాపుల నియంత్రణ మీద తమకు పూర్తి అధికారాలు లేవని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు తెలిపింది. అయినప్పటికీ ఈ అంశంలో తాము విధానపరమైన నిర్ణయం తీసుకునే వరకు ఆదేశాలు జారీ చేయగలమని కోర్టు స్పష్టం చేసింది. ఇప్పటికే రోడ్ల పైకి మద్యం షాపులు కనిపించకుండా ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసినా.. వాటిని కనీసం పట్టించుకోవడం లేదని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక నాగారం మున్సిపాలిటీలో జనావాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేయడంపై వివరణ ఇవ్వాలంటూ రాష్ట్ర మున్సిపల్,




ఎక్సైజ్ అధికారులతో పాటు.. షాపు ఏర్పాటు చేసిన వారికి కూడా తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే హైకోర్టు చేసిన వ్యాఖ్యలపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. ఎందుకంటే రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో జనవాసాల మధ్యే మద్యం దుకాణాలు ఉన్నాయి. వీటిని తొలగించాలని విన్నవించినా పెద్దగా లాభం లేకుండా పోతుంది. కొన్ని చోట్ల షాపు యజమానులు.. ప్రజల మీదే దాడికి దిగుతున్నారు. ఈక్రమంలో హైకోర్టు తీర్పు ఆసక్తికరంగా మారింది.

# రాష్ట్రంలో మరో కొత్త విద్యుత్ డిస్కం.. అక్కడ 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్, ఇక కరెంట్ కష్టాలుండవ్..!



హైదరాబాద్: భవిష్యత్తు విద్యుత్ కొరతను ఎదుర్కోవడానికి తెలంగాణ మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ నిర్మాణం, ప్రైవేటు సంస్థల నుంచి హరిత ఇంధన కొనుగోలు, కొత్త మూడో డిస్కం ఏర్పాటు వంటివి ఇందులో ఉన్నాయి. పరిశ్రమలకు సొంత విద్యుత్ ఉత్పత్తికి అనుమతులు కూడా మంజూరు చేశారు.తెలంగాణలో భవిష్యత్తులో తలెత్తే విద్యుత్ కొరతను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భారీ ఎత్తున థర్మల్ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంతో పాటు, ప్రైవేటు సంస్థల నుంచి హరిత ఇంధనాన్ని పెద్ద మొత్తంలో కొనుగోలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. రామగుండంలో కొత్తగా 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్టీపీసీ, రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ జన్‌కోకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఈ రెండు సంస్థల్లో ఏది అత్యంత తక్కువ వ్యయంతో ప్లాంట్‌ను నిర్మించి, తక్కువ ధరకు విద్యుత్‌ను సరఫరా చేయగలదో దానికే నిర్మాణ బాధ్యతలు అప్పగించాలని స్పష్టం చేసింది.అంతేకాకుండా మక్తల్, పాల్వంచలలో కూడా ఎన్టీపీసీ, జెన్‌కో ఆధ్వర్యంలో విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను సమగ్రంగా పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రెండు విద్యుత్ పంపిణీ సంస్థలను (డిస్కంలు) ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో కొత్తగా మూడో డిస్కాన్ని ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ బోర్లు, ఎత్తిపోతల పథకాలు, మిషన్ భగీరథ, రక్షిత మంచినీటి పథకాలు, హైదరాబాద్ మెట్రో, నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ నిర్వహణకు సంబంధించిన విద్యుత్ కనెక్షన్లన్నీ ఇకపై ఈ కొత్త డిస్కం పరిధిలోకి వస్తాయి. దీని ద్వారా ప్రస్తుత డిస్కంలపై ఉన్న ఆర్థిక భారం తగ్గి, వాటి నిర్వహణ మెరుగుపడుతుంది.రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను, రాబోయే పదేళ్లకు అవసరమయ్యే విద్యుత్ ఉత్పత్తి అంచనాల ను మంత్రివర్గం సమగ్రంగా చర్చించింది. ఇందులో భాగంగా.. సౌర, పవన, జలవిద్యుత్ వంటి పునరుద్ధరణీయ ఇంధన ఉత్పత్తిని, వినియోగాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శ కాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. తక్షణమే 3 వేల మెగావాట్ల సౌర విద్యుత్ కొనుగోలుకు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ టెండర్లను రాబోయే ఐదేళ్ల పాటు విద్యుత్ సరఫరా చేసే కాలపరిమితి ఒప్పందాలతో ఆహ్వానించాలని నిర్ణయించారు. రాష్ట్రానికి వచ్చే కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా స్థాపించే పరిశ్రమలు తమ వినియోగానికి అవసరమైన విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకునేందుకు అనుమతిస్తారు. క్యాప్టివ్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తు చేసుకుంటే ఎలాంటి గరిష్ఠ పరిమితి లేకుండా వెంటనే అనుమతులు ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పటికే ఉన్న పాత పరిశ్రమలకు మాత్రం ప్రస్తుత విధానంలోనే విద్యుత్ సరఫరా కొనసాగుతుందని మంత్రివర్గం వివరించింది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# “సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవం చేస్తే.. రూ.10 లక్షలు”



హైదరాబాద్: గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ను కొద్దిసేపటి క్రితమే రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. మూడు దశల్లో డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇక ఈ నెల 27 నుంతి తొలి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరిస్తామని స్పష్టం చేశారు. ఇక రాష్ట్రంలో ఈ రోజు నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. అయితే రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపరచిన అభ్యర్థులను ఏకగ్రీవం చేస్తే ప్రత్యేకంగా రూ. 10 లక్షలు ఇస్తానని ఆయన ప్రకటించారు. కరీంనగర్ ఎంపీ సీటు పరిధిలోని గ్రామాలకు అందజేస్తానని తెలిపారు. ఈ మేరకు మాట్లాడుతూ..” ఏకగ్రీవ పంచాయతీలకు రూ. 5 లక్షలు ఇస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం మాటతప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర నయా పైసా నిధులు లేవు. నిధులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే. ఈ ఎన్నికలు కేంద్ర నిధుల కోసమే. ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి” అని బండి సంజయ్ స్పష్టం చేశారు.అలాగే “బీజేపీ ఓసారి మాట ఇస్తే తప్పదు. మీ బండి సంజయ్ ఎన్నడూ చేసేదే చెబుతాడు. చెప్పేదే చేస్తాడు.. ఇచ్చిన మాట ప్రకారం ఈ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులుగా ఏకగ్రీవం చేస్తే ఆ గ్రామాలకు రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులిస్తానని మాట ఇస్తున్నా” అని కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే కాంగ్రెస్ 2 ఏళ్ల పాలనలో గ్రామ పంచాయతీలకు నయాపైసా ఇవ్వలేదన్నారు. ఇక గత బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలోనూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి పైసా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో సర్పంచులు అప్పు తెచ్చి మరీ గ్రామపంచాయతీలను అభివృద్ధి చేశారని.. ఆ తర్వాత బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకున్నారని మండిపడ్డారు బండి సంజయ్.

# అమెరికాలో థాంక్స్ గివింగ్స్ వీక్: ఈ పండుగ ప్రత్యేకత ఏంటి?



హైదరాబాద్: అమెరికాతో పాటు అనేక దేశాల్లో ప్రతి ఏడాది నవంబర్ నాలుగో గురువారం థాంక్స్ గివింగ్ డే జరుపుకుంటారు. ఇది అమెరికాతో పాటు జర్మనీ, బ్రెజిల్, కెనడా, జపాన్, ఇతర దేశాల్లో కూడా జరుపుకుంటారు. అమెరికాలో ఈ రోజును క్రిస్మస్ లాగా చాలా కోలాహలంగా జరుపుకుంటారు. ఈ రోజున ప్రజలు ఒకరికొకరు థాంక్స్ తెలుపుకుంటారు. రాబోయే ఏడాది కోసం ప్రార్థిస్తారు. ఈ ఉత్తర అమెరికాలో చేసుకున్న ఓ సాంప్రదాయ పంట పండుగ.థాంక్స్‌గివింగ్ అమెరికాలోని అత్యంత ముఖ్యమైన సెలవు దినాలలో ఒకటి. దీనిని ప్రతి సంవత్సరం నవంబర్ నాలుగో గురువారం నాడు జరుపుకుంటారు. ఈ రోజున కుటుంబాలు, స్నేహితులు ఒకచోట చేరి పెద్ద విందు (రోస్ట్ చేసిన టర్కీ కోడితో సహా) పంచుకుంటారు. గడిచిన సంవత్సరంలో లభించిన ఆరోగ్యం, పని, కుటుంబం, జీవితానికి కృతజ్ఞతలు తెలుపుకుంటారు. ఈ సంప్రదాయం 1660వ దశకానికి చెందినది. అప్పట్లో మొట్టమొదటి వలసదారులు అమెరికాలో కఠినమైన, అనిశ్చితితో కూడిన కాలాన్ని గడిపిన తరువాత.. వారికి మంచి పంట లభించిన సందర్భంగా కృతజ్ఞతగా ఒక విందును ఏర్పాటు చేసుకున్నారు. అప్పటి నుంచి ఈ థాంక్స్ గివింగ్ వారంగా జరుపుకుంటున్నారు.టర్కీ కోడి థాంక్స్‌గివింగ్ విందులో ప్రధాన ఆహారంగా మారడానికి కొన్ని ఆచరణాత్మక కారణాలు ఉన్నాయి. ప్రారంభంలో అమెరికాలో ఎక్కువగా అడవి టర్కీ కోళ్లు లభించేవి. ఒక పెద్ద టర్కీ కోడి మొత్తం కుటుంబానికి సరిపడే మాంసాన్ని అందించేది. ఇతర మాంసాలతో పోలిస్తే టర్కీ కోడి ధర తక్కువగా ఉండేది. దీనిని సంవత్సరం పొడవునా తరచుగా తినేవారు కాదు, కాబట్టి పండుగ సందర్భంగా తినడం ప్రత్యేకతను సంతరించుకుంది. కాలక్రమేణా టర్కీ కోడి కేవలం భోజనం నుంచి థాంక్స్‌గివింగ్ పండుగకు చిహ్నంగా మారిపోయింది.ప్రతి సంవత్సరం అమెరికా అధ్యక్షుడు టర్కీ క్షమాభిక్ష అని పిలవబడే సరదా సంప్రదాయంలో పాల్గొంటారు. ఒకటి లేదా రెండు టర్కీ కోళ్లను ఎంపిక చేస్తారు. అమెరికా అధ్యక్షుడు ఓ బహిరంగ కార్యక్రమంలో అధికారికంగా వాటికి “క్షమాభిక్ష” ప్రకటిస్తారు. ఈ పక్షులను విందుగా మారకుండా కాపాడి, వాటిని పొలం లేదా పక్షుల సంరక్షణ కేంద్రానికి పంపుతారు. అక్కడ అవి తమ జీవితాన్ని గడుపుతాయి. ఈ క్షమాభిక్షకు ఎలాంటి చట్టపరమైన ప్రాముఖ్యత లేదు. ఇది పూర్తిగా సంకేతం మాత్రమే-పండుగ సమయంలో సద్భావన, హాస్యం, దయను ప్రదర్శించే ఒక గుర్తు మాత్రమే.ట్రంప్ ‘వాడిల్’, ‘గోబుల్’కు క్షమాభిక్ష సంప్రదాయంలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా థాంక్స్‌గివింగ్ సెలవుదినానికి ముందు ‘వాడిల్’, ‘గోబుల్’ అనే రెండు టర్కీలకు క్షమాభిక్ష ప్రసాదించారు. క్షమాభిక్ష కార్యక్రమంలో ‘గోబుల్’ మాత్రమే రోజ్ గార్డెన్‌లో కనిపించింది. అయితే మొదట బ్రీఫింగ్ రూమ్‌లో కనిపించిన ‘వాడిల్’ అదృశ్యమవడంపై కొద్దిగా గందరగోళం నెలకొంది. దీనిపై అధ్యక్షుడు ట్రంప్ చమత్కరిస్తూ.. “వాడిల్” ఈ రోజు కనిపించకుండా పోయింది. అందుకే వాడిల్ ఇక్కడే ఉన్నట్లు నటిద్దాం” అని అన్నారు. అంతేకాక డెమొక్రాటిక్ నాయకులైన చక్ షూమర్, నాన్సీ పెలోసి పేర్లను ఆ టర్కీ కోళ్లకు పెట్టాలని తాను ఆలోచించినట్లు కూడా ట్రంప్ హాస్యం చేశారు.

# మరువలేని మారణహోమం: 26/11 ముంబై ఉగ్రదాడికి 17 ఏళ్లు



అమరావతి : భారత చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా మిగిలిన 26/11 ముంబై ఉగ్రదాడికి 17 ఏళ్లు పూర్తయ్యాయి. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే 10 మంది లష్కరే తొయిబా ఉగ్రవాదులు 2008, నవంబర్ 26న సముద్ర మార్గం గుండా ముంబైలోకి ప్రవేశించి నాలుగు రోజుల పాటు జరిపిన హింసాకాండలో 166 మంది ప్రాణాలను బలిగొన్నారు. ఆ ఉగ్రవాదులు ముంబైలోని ఛత్రపతి శివాజీ టెర్మినల్, తాజ్ హోటల్ సహా పలు ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డారు. నవంబర్ 26న ప్రారంభమైన ఈ దాడులు 29వ తేదీ వరకు కొనసాగాయి. ఈ ఉగ్రదాడికి పాల్పడిన టెర్రరిస్టులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ప్రాణాలతో పట్టుబడిన కసబ్‌ను 2012 నవంబర్ 21న ఉరితీశారు. ఈ దాడి భారతదేశ జాతీయ భద్రతా వ్యవస్థకు ఒక మేల్కొలుపుగా నిలిచింది.26/11 దాడి తర్వాత భారత్ తన తీరప్రాంత, అంతర్గత భద్రతా నిర్మాణంలో అనేక కీలకమైన, విప్లవాత్మక మార్పులు చేసింది. తీరప్రాంతంలో ఉగ్రవాదుల చొరబాట్లు పునరావృతం కాకుండా నిరోధించేందుకు తీరప్రాంత నిఘాను బలోపేతం చేశారు. కోస్ట్ గార్డ్, నేవీ మధ్య సమన్వయాన్ని పెంచారు. స్థానిక మత్స్యకారుల సహకారంతో నిఘా వ్యవస్థను మెరుగుపరిచారు. ఉగ్రదాడుల వంటి అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే ప్రతిస్పందించేందుకు ఎన్ఎస్జీ కమాండోలను ప్రధాన నగరాలకు త్వరగా తరలించేందుకు వీలుగా ముంబై, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్‌తో సహా పలు ప్రాంతాల్లో %చీూ+% హబ్‌లను ఏర్పాటు చేశారు. ఉగ్రవాద సంబంధిత కేసులను సమగ్రంగా దర్యాప్తు చేయడానికి రాష్ట్రాల పరిమితులతో సంబంధం లేకుండా పనిచేసే ఒక ప్రత్యేకమైన జాతీయ సంస్థగా నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీని స్థాపించారు.ఈ దాడులను ఎదుర్కొనే క్రమంలో ముంబై పోలీస్, %చీూ+%, ఇతర భద్రతా సంస్థలకు చెందిన అధికారులు చూపిన అసాధారణ ధైర్యం చిరస్మరణీయం.సజీవంగా పట్టుబడిన ఏకైక ఉగ్రవాది అజ్మల్ కసబ్‌ను అడ్డుకునే ప్రయత్నంలో ఏఎస్ఐ తుకారాం ఓంబ్లే తన ప్రాణాలను పణంగా పెట్టారు. అతను నిరాయుధుడై కసబ్ తుపాకీని పట్టుకుని నిలబడటం వల్లే, మిగిలిన సిబ్బంది కసబ్‌ను సజీవంగా పట్టుకోగలిగారు. ముంబై యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ చీఫ్ హేమంత్ కర్కరే, అదనపు కమిషనర్ అశోక్ కాంప్టే, ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ విజయ్ సలాస్కర్‌లతో సహా పలువురు ఉన్నతాధికారులు ఈ పోరాటంలో వీరమరణం పొందారు.ప్రధాన నిందితుడైన కసబ్‌కు మే 2010లో కోర్టు మరణశిక్ష విధించింది. దేశం మొత్తం ఎదురుచూసిన విధంగా 2012 నవంబర్ 21న కసబ్‌ను పూణేలోని ఎరవాడ జైలులో ఉరితీశారు. ఈ కుట్ర వెనుక ఉన్న కీలక సూత్రధారులలో ఒకడైన తహవ్వూర్ రాణా కేసులో దర్యాప్తు పురోగతి సాధిస్తోంది. రాణాను భారత్‌కు అప్పగించిన తర్వాత ఎన్ఐఏ అతన్ని ప్రశ్నించింది. మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు అమెరికా నుంచి అదనపు వివరాలను అభ్యర్థించింది. ఇది ఈ కుట్రకు నిధులు, ప్రణాళికలో ఉన్న అంతర్జాతీయ కోణాలపై దృష్టి సారించడానికి ఉపయోగపడుతుంది.

# తుఫానుగా బలపడిన తీవ్ర వాయుగుండం, తాజా హెచ్చరికలు..!





హైదరాబాద్: మలక్కా జలసంధి ప్రాంతాల్లో తీవ్ర వాయుగుండం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ ఈరోజు (బుధవారం) తుపానుగా బలపడింని వెల్లడించింది. వీటి ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు (నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2) కోస్తాంధ్ర, రాయలసీమలో భారీ నుంచి అతి వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక మరియు హిందూ మహాసముద్రం మీదుగా అల్పపీడనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఇది రాబోయే 12 గంటల్లో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ తీవ్రఅల్పపీడనంగా మారే అవకాశం ఉంది. ఆ తదుపరి 24 గంటల్లో వాయుగుం డంగా బలపడే అవకాశం ఉందని వివరించింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించింది. వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తిరిగి రావాలని సూచించింది. రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచన చేసింది. రెండు వాయుగుండాలు ఉత్తర తమిళనాడు తీరం దిశగా కదల నున్నాయని అంచనా వేస్తున్నారు.ఆ తర్వాత కోస్తాంధ్ర వైపునకు చేరుకుని బలహీనపడనున్నాయి. నవంబర్ 30, డిసెంబర్ 1న తెలంగాణలో అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. వాతావరణ ప్రభావంతో నవంబర్ 29 - డిసెంబర్ 2 వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురుస్తాయని.. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తాజా అంచనాలు వెల్లడించారు. మరోవైపు వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో చలి తగ్గింది.మెదక్‌లో 13.8 డిగ్రీలు, పటాన్ చెరువులో 14.4 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 14.7 డిగ్రీలు, హయత్ నగర్‌లో 15 డిగ్రీలు, రాజేంద్రనగర్‌లో 17 డిగ్రీలు, హనుమకొండలో 17.5 డిగ్రీలు, రామ గుండంలో 17.5 డిగ్రీల చలి నమోదైంది. కాగా, రానున్న వారం రోజులు వాయుగుండం.. తుఫాను హెచ్చరికలతో వాతావరణంలో కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది.

# కొరడా ఝుళిపించిన లోకేష్..! ఇద్దరు మంత్రులు, 23 మంది ఎమ్మెల్యేలకు షాక్..!



అమరావతి : ఏపీలో గతేడాది అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ గత వైసీపీ పాలనలో జరిగిన తప్పుల్ని పునరావృతం చేయకూడదని పట్టుదలగా ఉంది. ముఖ్యంగా ప్రజలకు ప్రజాప్రతినిధులు కచ్చితంగా అందుబాటులో ఉండాలని, వారి సమస్యల్ని ఎప్పటికప్పుడు పట్టించుకోవాలని భావిస్తోంది. ఇందుకోసం నియోజకవర్గాల్లో ఫిర్యాదుల స్వీకరణ తప్పనిసరిగా చేపట్టాలని గతంలోనే సీరియస్ గా ఆదేశాలు ఇచ్చింది. అయితే ఇప్పటికీ ఈ ఆదేశాలు పలు చోట్ల అమలు కావడం లేదు.రాష్ట్రంలో 130 నియోజకవర్గాలకు పైగా టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఉన్నారు. వీరిలో 25 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు కానీ, మంత్రులు కానీ ప్రజల నుంచి ఫిర్యాదుల్ని స్వీకరించడం లేదని పార్టీ నిర్వహిస్తున్న సర్వేల్లో తేలింది. దీనిపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తాజాగా మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడితో ఆగకుండా ఇలా గ్రీవెన్స్ కార్యక్రమాలు నిర్వహించని ఇద్దరు మంత్రులు, 23 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసి వివరణ తీసుకోవాలని పార్టీ జోనల్ ఇన్ ఛార్జుల్ని ఆదేశించారు.మరోవైపు టీడీపీ కార్యకర్తలకు పార్టీ తరఫున 5 లక్షల బీమా ప్రయోజనం కల్పిస్తున్నారు. తాజాగా వీరిలో రాష్ట్రవ్యాప్తంగా 600 మంది వరకూ చనిపోయారు. వీరిలో 75 మందికి ఇప్పటివరకూ 5 లక్షల బీమా ప్రయోజనం అందించలేదు. దీనికి స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రుల నిర్లక్ష్యమే కారణమని తేలింది. దీనిపైనా నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి విషయాల్ని తాను అస్సలు సహించేది లేదని జోనల్ కోఆర్డినేటర్లకు తేల్చిచెప్పేశారు.అలాగే రాష్ట్రంలో ఇంకా నామినేటెడ్ పదవులు దక్కని నేతలపై సైతం నారా లోకేష్ దృష్టిసారించారు. నామినేటెడ్ పదవుల్లో ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. నామినేటెడ్ పదవులు దక్కని వారికి పార్టీలో ఏదో విధంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో పార్టీ కోసం నిబద్ధతగా పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు న్యాయం చేసే బాధ్యత తనదేనని లోకేష్ వెల్లడించారు. ఇలాంటి వారి జాబితాను తయారు చేయాలని తాజాగా లోకేష్ జోనల్ సమన్వయకర్తల్ని ఆదేశించారు.

# కేంద్రం గుడ్‌న్యూస్: వీరికి ఉచిత ఆరోగ్య భీమా ఇక రూ 10 లక్షలు, ఇలా చేయండి.!




హైదరాబాద్: కేంద్రం వృద్ధులకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా మొత్తాన్ని రెట్టింపు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకూ రూ.5 లక్షల ఆరోగ్య బీమాను అంది స్తున్నారు. అయితే అర్హులైన కుటుంబాలకు ఈ బీమా కవరేజీని రూ.10 లక్షలకు పెంచారు. ఈ పథకం వినియగం.. ప్రయోజనాల పైన కేంద్రం కీలక సమాచారం వెల్లడించింది. భీమా తీసుకున్న తొలి రోజు నుంచే అన్ని రకాల వ్యాధులకు చికిత్స అందిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న ఆయుష్మాన్ భారత్.. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం భీమా కవరేజీని పెంచారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకూ రూ.5 లక్షల ఆరోగ్య బీమాను అందిస్తుండగా.. ఇప్పుడు తాజా నిర్ణయం మేరకు అర్హులైన కుటుంబాలకు ఈ బీమా కవరేజీని రూ.10 లక్షలకు పెంచారు. వయోపరిమితి 70 ఏళ్లు.. అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్ల కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. పేద , మధ్యతరగతి కుటుంబాలను ఆదుకోడానికి %ూవీ-జీూ% పథకాన్ని రూపొందించారు. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రులలో క్యాష్‌లెస్, పేపర్‌లెస్ ట్రీట్‌మెంట్ పొందవచ్చు. దీని ద్వారా రూ. 10 లక్షల ఆరోగ్య బీమా కవరేజీ లభిస్తుంది.ఈ పథకం లబ్దిదారులకు అప్పటికే ఉన్న అన్ని వ్యాధులు మొదటి రోజు నుండే కవర్ అవుతాయి. దీర్ఘకాలిక వైద్య సమస్యలు ఉన్న కుటుంబాలు కూడా ఈ పథకం ద్వారా పూర్తి బీమా కవరేజీని పొందవచ్చు. దీనికి ఎలాంటి వయోపరిమితి, లింగ పరిమితి లేదు. ఈ పథకం దేశవ్యాప్తంగా వేలాది ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ఉపయోగించగల నగదు రహిత, కాగిత రహిత రూ.5 లక్షల ఆరోగ్య బీమా కవర్‌ను అందిస్తుంది.ఇది ఫ్యామిలీ ఫ్లోటర్ పరిమితి నుండి వేరుగా ఉంటుంది. అటువంటి కుటుంబాలకు అందుబాటులో ఉన్న మొత్తం కవరేజీని సంవత్సరానికి రూ.10 లక్షలకు సమర్థవంతంగా పెంచుతుంది. ఆధార్ ప్రకారం 70 ఏళ్లు పైబడిన ఎవరైనా టాప్-అప్‌కు అర్హులు. ఆదాయ స్థితి పట్టింపు లేదు. మెరుగైన కవర్‌ను యాక్టివేట్ చేయడానికి, సీనియర్ సిటిజన్ ఆధార్ %వఖజ%ని మళ్ళీ పూర్తి చేయాలి.

# Is FBI Director Kash Patel Being Replaced? Here's What Trump Says



President Donald Trump publicly affirmed his support for FBI Director Kash Patel on Tuesday, directly refuting a report that his administration was privately weighing whether to replace the bureau chief.The denial came in response to a swirling narrative of internal unease surrounding Patel's leadership."No, he's doing a good job. Kash Patel? He's doing a great job, I think," President Trump told reporters when asked if he was planning to replace Patel.The question was prompted by a report from MSNOW, which cited three people familiar with the matter stating that the President and his senior advisers had grown uneasy with the steady stream of unfavourable coverage connected to the FBI director and were considering a change.The White House moved aggressively to shut down the story earlier in the day. Press Secretary Karoline Leavitt issued a firm denial on social media platform X, calling the report "completely made up.""In fact, when this Fake News published, I was in the Oval Office, where President Trump was meeting with his law enforcement team, including FBI Director Kash Patel," Leavitt stated. She accompanied her post with a photo, which she said was taken Tuesday, showing Trump and Patel meeting in the Oval Office.Despite the public show of solidarity, sources described Patel's position as increasingly precarious. According to the MSNOW report, two sources indicated that the president and other White House officials had confided in allies that Patel could be replaced by Edward Bailey, whom Trump appointed as a co-deputy director of the FBI in September.The report of internal dissatisfaction appears to stem from frustrations over Patel's management style. Throughout his term, which began earlier this year, the director has been criticized for seemingly prematurely revealing details of high-profile cases before the Department of Justice has finalized charges. This has reportedly caused friction with U.S. Attorney General Pam Bondi, Patel's direct superior.A potential administrative hurdle for any immediate change is also approaching. While President Trump could appoint Bailey as acting director without Senate confirmation, federal statute requires Bailey to have served in his current senior role for at least 90 days. That threshold is set to be reached on December 15.For now, the official line from the White House remains one of full confidence, even as reports of behind-the-scenes discussions persist.

# 26/11 Mumbai Attack Anniversary: Remembering the Terror Strike That Killed Over 150

The Mumbai terror attack on November 26, 2008, orchestrated by the Pakistani group Lashkar-E-Taiba, remains a significant event in India's history. Multiple locations in South Mumbai, including the Taj Mahal Hotel, Trident Hotel, and Nariman House, were targeted. Over 150 lives were lost, including notable Mumbai Police officials such as Hemant Karkare, Vijay Salaskar, Ashok Kamte, and Tukaram Ombale.At 9:20 pm on November 26, the assault began when two terrorists opened fire at Leopold Cafe, killing ten people. This popular spot is frequented by both locals and tourists. Later, four attackers infiltrated the Taj Mahal Hotel by 11 pm, while others targeted the Trident Hotel, Nariman House, and Chhatrapati Shivaji Terminus (CST). At CST, Ajmal Kasab and his accomplice shot at passengers, killing 58 and injuring many.Two attackers also reached Nariman House around 9:45 pm, launching an assault there. By 10:30 pm, another pair moved towards Cama Hospital near CST. Despite the hospital staff's quick actions to secure the premises, the terrorists managed to open fire. During this chaos, officers Kamte, Karkare, and Salaskar attempted to confront them but were outmatched and killed.At the Taj Mahal Hotel, the police surrounded the premises to contain the terrorists until reinforcements arrived. Navy commandos were called in to assist. Simultaneously, the Oberoi-Trident Hotel came under attack, resulting in 30 fatalities. By 2:30 am on November 27, Indian Army soldiers had entered the Taj lobby, intensifying efforts to rescue hostages.Early on November 27, the first wave of evacuations took place, freeing 200 people from the hotels. However, over 100 remained captive as heavy gunfire persisted at both the Taj and Oberoi Trident hotels. Explosions also occurred at these locations, adding to the chaos. On November 27, specialised units like the National Security Guard (NSG) joined the efforts alongside the Indian Army and Navy to neutralise the threat.The siege at Nariman House was addressed with NSG commandos landing on its rooftop. They eliminated the two terrorists there, with



snipers stationed nearby for cover. The Oberoi Trident siege concluded on November 28, after hostages were rescued and the attackers were neutralised. The operation at the Taj extended into November 29, when between 6 am and 9 am, the remaining terrorists were killed, ending the siege.The events of 26/11 led to significant changes in India's security landscape. It highlighted the need for better preparedness and coordination among security agencies to handle such threats in the future. As a result, various measures have been implemented over the years to enhance the country's counter-terrorism capabilities and response mechanisms.

# PM Modi's Constitution Day Message 2025: Prioritize Duties And Voting For A Developed India

On Constitution Day, Prime Minister Narendra Modi addressed the citizens of India through a heartfelt letter, urging them to uphold their responsibilities as citizens and actively participate in the democratic process. He stressed that the decisions and policies implemented today will shape the lives of future generations and play a crucial role in building a developed and empowered India. Modi also proposed that schools and colleges celebrate Constitution Day by honoring first-time voters who turn 18, encouraging young citizens to embrace their role in nation-building.In his letter, the Prime Minister reflected on the adoption of the Constitution on 26th November 1949, highlighting its enduring role in guiding India's growth and progress. He recounted personal experiences, recalling his first visit to Parliament in 2014 and again in 2019 after the election results, where he paid respects to the Constitution in the Central Hall of Samvidhan Sadan, symbolizing his deep reverence for the nation's foundational document. Modi emphasized that the Constitution empowers citizens from all walks of life, enabling dreams and aspirations to transform into reality.Who Is Mary D'Costa? Inside the Woman Linked to Palash Muchhal's Alleged Cheating on Smriti MandhanaThe Prime Minister paid tribute to the members of the Constituent Assembly, led by Dr. Rajendra Prasad, and particularly acknowledged Dr. B.R. Ambedkar, who chaired the Drafting Committee.



He also recognized the contributions of the women members of the Assembly whose interventions and insights enriched the Constitution and strengthened its vision. Modi recalled the 60th anniversary of the Constitution in 2010, which included a 'Samvidhan Gaurav Yatra' in Gujarat, and the special celebrations marking 75 years of the Constitution, which saw record public participation nationwide.Ramaphosa Dares to Bet Trump -'No Genocide': Shocking LIVE Evidence Leave Him Silent in Front of AllThis year, Constitution Day holds special significance as it coincides with the 150th birth anniversaries of Sardar Vallabhbhai Patel and Bhagwan Birsa Munda. Modi highlighted Sardar Patel's role in politically unifying India and guiding the implementation of Articles 370 and 35A, ensuring full constitutional rights in Jammu & Kashmir. He also praised Bhagwan Birsa Munda for inspiring justice, dignity, and empowerment for tribal communities. Additionally, the 150th anniversary of Vande Mataram and the 350th martyrdom anniversary of Sri Guru Teg Bahadur Ji were mentioned as milestones reflecting courage, compassion, and national resolve.The Prime Minister reiterated the importance of fundamental duties outlined in Article 51A, which guide citizens toward collective social and economic progress. Citing Mahatma Gandhi, Modi emphasized that performing one's duties well strengthens corresponding rights, and that active citizenship is integral to democracy. With 25 years already passed in this century, Modi urged citizens to act with foresight, noting that by 2049 India will mark a hundred years since the Constitution's adoption. Highlighting the right to vote, Modi encouraged citizens to exercise it responsibly in national, state, and local elections. He proposed special ceremonies in educational institutions to honor first-time voters turning 18, inspiring youth to take pride in their role in strengthening democracy. By cultivating a sense of responsibility and commitment to democratic values, he emphasized, citizens can collectively contribute to India's growth and development.On this Constitution Day, Prime Minister Modi called upon all Indians to reaffirm their pledge to fulfill their duties, uphold the Constitution, and work toward realizing the vision of a Viksit Bharat, ensuring that the nation progresses in social, economic, and democratic terms.

# Beating 8 Month Daughter, Hiding in Netherlands: Shocking Side Of Ibomma Ravi



Ibomma Ravi is one of the most discussed names in the Telugu states in recent days after he got arrested in the illegal piracy website case. He is currently in the custody of Hyderabad Police and facing the legal consequences.In this context, the investigating authorities have established several crucial piece of information from Ravi and let us have a look into the same.Apparently, Ravi was aware of the fact that the Hyderabad police were tracking him down and even understood that the Police had reached Netherlands at one point in time to nab him. He reportedly asked the cybercrime department, whether they had actually visited Netherlands with the intention of arresting him.To make matters worse on the personal friend, it is being established that Ravi was a serial abuser, and he had even hit his eight month old daughter. His former wife confessed to the same in front of the police through a telephonic conversation from abroad.Ravi had reportedly bought a house in Kukatpally back in 2015 and used the money from his software stream to pay the Loan. After identifying that the Hyderabad police were not looking for him actively, he reportedly came from France to Hyderabad to party with his friend here.With so many shocking sides of Ravi coming out, it appears that he might be under the legal radar and will have extended present sentence whenever the judgement is delivered.Reportedly Ravi, even commented that he has nothing to lose as he does not have family or friends and claimed that the police cannot hurt him mentally at this point in time. He appears to have an absolute psycho path of a behaviour, it is remarked.

## Government Plans Social Media Restrictions for Minors

Many countries around the world are now worried about how social media is affecting children. Apps like Facebook, Instagram, and Snapchat have become a daily habit for young users. While these platforms connect people and provide entertainment, they also create serious problems for children's mental health, studies and personal growth. Because of this, several governments are planning strict rules to limit social media use by minors.Recently, the Malaysian government announced that it is preparing to ban social media access for children under the age of 16. Malaysia's Communications Minister Fahmi Fadzil said the government is studying the steps taken by Australia which has already brought in a similar rule. The aim is to protect children from harmful online content, cyberbullying and addiction to mobile phones.Experts say that children who spend too much time on social media often lose focus on their education. They sleep less, avoid outdoor play, and become emotionally stressed. Many children also feel pressure from unrealistic images and trends they see online. This can affect their confidence and overall mental well-being. The Malaysian government believes that limiting access will help children enjoy a healthier and more balanced childhood.A recent survey in Malaysia showed that around 72 percent of children are active on social media. This high number has increased concerns among parents and authorities. The government feels that strong action is needed before the problem grows further. Along with the proposed ban, Malaysia is also tightening its cyber safety rules to reduce online crimes and protect young users.Other countries are also moving in the same direction. Nations like New Zealand, France, Italy, Spain, and the Netherlands have started taking steps to control children's exposure to harmful content. These measures include age verification systems, restricted content, and parental controls.

# Trump and White House Ready for H1B Visas, But...



The President of United States, Donald Trump had been taking many radical decisions with regard to international immigration population. He has done the same with the recent H1B visa issue, which is affecting the Indian community in United States.The White House has clarified that President Trump supports a limited and temporary use of the H1B visa program, but only under very specific conditions.According to the administration, H1B workers can be brought into the United States when foreign companies invest heavily in American manufacturing or technology projects and need specialised workers to start operations. This support is only for the initial setup phase, where certain expert roles might not be immediately available in the domestic workforce.The White House stressed that Trump does not support situations where American workers are replaced by foreign workers. His approach is described as a practical and common sense stance.The goal is to make sure the long term workforce remains American while still allowing companies to use global talent during the early stages of large investments. This creates a balance between protecting local jobs and supporting business growth.For Indian workers, who form a major part of H1B visa holders, this could mean more scrutiny and stricter rules in the future.Companies may need to justify every role more clearly. The policy also signals a possible move toward new guidelines or reforms that focus on American worker protection while still allowing controlled use of foreign skilled workers.

# Shocking Video: Telugu Girls Honeytrapping NRI Men!




With a large population of the Indian student community, travelling to the United States for higher studies, we are hearing several pathetic cases of antisocial activities as well.A new video recorded by a young Telugu woman in America is now going viral, raising serious concerns about a growing honeytrap trend targeting NRIs. In the video, the woman claims that several female students in the United States are deliberately trapping NRI men for money.She explains that these women use friendship and dating as a tool to gain the trust of NRI victims and later demand large amounts of money through emotional blackmail. According to her, at least six NRIs have already lost significant sums after falling into this trap.The woman says that these girls are identifying vulnerable NRIs, presenting themselves as helpful friends or romantic partners, and then slowly pulling them into financial and personal trouble.Some are allegedly working with local gangs. She warns that the intention is not relationships or companionship but targeted harassment for money. She also reveals that a few victims had to deal with threats and pressure when they refused to pay.She advises NRI men, especially newcomers and students, to be extremely cautious about forming quick friendships. She also suggests avoiding private meetings in apartments or isolated places and being careful with anyone asking for instant financial help or creating emotional pressure.Her video has sparked a discussion among Telugu communities abroad, with many urging NRIs to stay alert and protect themselves from such exploitation.

# Good News Indian Students: US To Stop 'Intent To Leave'?




It is already in know that United States has been making it very hard for the Indian student community to sustain with the strict immigration and student policies. But finally, there is some positive news that is being established in this context.The United States is considering a major change to the F1 student visa rules, and this proposal could benefit thousands of international students, especially from India.At present, anyone applying for an F1 visa must prove strong "intent to leave" the US after completing their studies. This means students need to convince the visa officer that they will return home, often by showing property, family ties or career plans in their home country. Many students are rejected because officers feel they might stay back after graduation.The new proposal aims to remove this requirement entirely. If approved, students will no longer have to prove that they plan to leave the US.This could make the visa process smoother and reduce rejection rates, as the intent to leave rule has been one of the toughest hurdles for F1 applicants.However, the change may come with another adjustment. The US is also considering shifting from the current "duration of status" system to a fixed stay period. Under the existing system, students can remain in the country as long as they maintain valid enrolment. A fixed term would require students to apply for extensions if needed.Overall, the proposal seeks to make studying in the US more accessible and predictable for international students.







# కోహ్లీ, సచిన్ కాదు.. అతనే టీ20 ప్రపంచకప్ 2026 అంబాసిడర్!



టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మకు అరుదైన గౌరవం దక్కింది. వచ్చే ఏడాది భారత్ వేదికగా జరగనున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి హిట్ మ్యాన్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితుడయ్యాడు. ఈ విషయాన్ని ఐసీసీ ఛైర్మన్ జై షా ఎక్స్ వేదికగా వెల్లడించారు. 9 టీ20 ప్రపంచకప్‌లు ఆడిన రోహిత్ శర్మ కంటే గొప్ప రాయబారి ఎవరూ లేరని జై షా కొనియాడారు. రోహిత్ శర్మను బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా పేర్కొన్నారు.'భారత్, శ్రీలంక వేదికగా జరగనున్న అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ టోర్నీకి రోహిత్ శర్మను బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. టీ20 ప్రపంచకప్ 2024 ఛాంపియన్ టీమ్ సారథి కావడంతో పాటు గత 9 టీ20 ప్రపంచకప్‌లు ఆడిన రోహిత్ శర్మ కంటే గొప్ప బ్రాండ్ అంబాసిడర్ మరొకరు లేరు.'అని జై షా ట్వీట్ చేశారు.మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తర్వాత ఐసీసీ టీ20 ప్రపంచకప్ టోర్నీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైన భారత ఆటగాడిగా రోహిత్ శర్మ నిలిచాడు. కోహ్లీ, సచిన్‌కు కూడా ఈ గౌరవం దక్కలేదు. సచిన్ టెండూల్కర్ 2011, 2015, 2023 వన్డే ప్రపంచకప్ టోర్నీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేశాడు. కానీ టీ20 ప్రపంచకప్‌కు రాయబారిగా నియమితం కాలేదు.ఈ అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ 2026 షెడ్యూల్‌ను ఐసీసీ మంగళవారం ప్రకటించింది. ఈ షెడ్యూల్ విడుదల కార్యక్రమంలో రోహిత్ శర్మతో పాటు భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌లు పాల్గొన్నారు. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరిగే ఈ టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. ముందస్తు ఒప్పందం ప్రకారం పాకిస్థాన్ మ్యాచ్‌లన్నీ శ్రీలంక వేదికగా జరగనున్నాయి. ఒకవేళ ఆ జట్టు నాకౌట్ చేరితే ఆ మ్యాచ్‌లు కూడా అక్కడే జరుగుతాయి.ఈ టోర్నీకి ఇటలీ తొలిసారి అర్హత సాధించగా మొత్తం 20 జట్లను నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. భారత్, పాకిస్థాన్‌తో పాటు నమీబియా, యూఎస్ఏ, నెదర్లాండ్స్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. దాయాదుల పోరు ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా జరగనుంది. ఫిబ్రవరి 7న ముంబై వేదికగా యూఎస్ఏతో జరిగే మ్యాచ్‌తో భారత్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది.

# పాకిస్థాన్ కాదు.. ఆ జట్టుపైనే మా పగ: సూరీడు

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించాలని ఉందని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. అహ్మదాబాద్ వేదికగా జరిగే ఫైనల్లో ఆస్ట్రేలియాపై గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలనే కసితో ఉన్నామని తన మనసులోని మాటను బయటపెట్టాడు.అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ మంగళవారం ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకటన కార్యక్రమానికి సూర్యకుమార్ యాదవ్‌తో పాటు టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, భారత మహిళల వన్డే సారథి హర్మన్‌ప్రీత్ కౌర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అప్‌కమింగ్ టీ20 టోర్నీకి రోహిత్ శర్మను బ్రాండ్ అంబాసిడర్‌గా ఐసీసీ నియమించింది.షెడ్యూల్ ప్రకటన సందర్భంగా హోస్ట్ జతిన్ సప్రు ఫైనల్లో ఏ జట్టును ఓడించాలనుకుంటున్నారని సూర్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నించాడు. అందుకు సూర్య.. 'అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాను ఓడించాలనుకుంటున్నాం.'అని నవ్వుతూ బదులిచ్చాడు.ఇదే వేదికగా జరిగిన పురుషుల వన్డే ప్రపంచకప్ 2023 టోర్నీ ఫైనల్లో భారత్ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన భారత్.. ఆస్ట్రేలియా చేతిలో మాత్రం ఖంగుతిన్నది. తృటిలో టైటిల్ చేజార్చుకుంది. ఈ క్రమంలోనే అదే మైదానంలో ఆస్ట్రేలియాను ఓడించి ప్రతీకారం తీర్చుకునే యోచనలో తమ జట్టు ఉందని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు.ఈ టోర్నీలో పాకిస్థాన్, యూఎస్ఏ, నెదర్లాండ్స్, నమీబియాతో భారత్ గ్రూప్-ఏలో ఉంది. ఫిబ్రవరి 7న అమెరికాతో ముంబై వేదికగా జరిగే మ్యాచ్‌తో టీమిండియా తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. గ్రూప్-ఏ చాలా బాగుందని చెప్పిన సూర్యకుమార్ యాదవ్.. టీ20ల్లో ఎప్పుడు ఏ జట్టు బాగా ఆడుతుందో చెప్పలేమన్నాడు. ఇద్దరు బ్యాటర్లు, ఇద్దరు బౌలర్లు సత్తా చాటితే ఫలితం మారిపోతుందని అని చెప్పుకొచ్చాడు.

211 బంతుల్లో 44 సిక్సర్లు, 466 పరుగులు!: వైభవ్ సూర్యవంశీ విధ్వంసం!211 బంతుల్లో 44 సిక్సర్లు, 466 పరుగులు!: వైభవ్ సూర్యవంశీ విధ్వంసం! పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు తమ కుర్రాళ్లు ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటారని సూర్య తెలిపాడు. ఆసియా కప్‌లో ఆ జట్టుతో తమకు మంచి అనుభవం దక్కిందని గుర్తు చేసుకున్నాడు. తమ ఫోకస్ ఎప్పుడూ క్రికెట్‌పైనే ఉంటుందని, ఇతర విషయాలను పట్టించుకోమని నవ్వుతూ బదులిచ్చాడు. ప్రపంచకప్‌లో పాక్‌తో పోరు మంచి మ్యాచ్ అవుతుందని చెప్పాడు.రోహిత్ శర్మ మాత్రం ఏ జట్టుతోనైనా పర్లేదని, కానీ భారత్ ఫైనల్ చేరాలని, విజేతగా నిలవాలని కోరుకుంటున్నానని తెలిపాడు. 'టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత్ ఫైనల్ చేరాలని కోరుకుంటున్నా. గతంలో జరిగిందేదో జరిగిపోయింది(వన్డే ప్రపంచకప్ ఓటమి). అదే స్టేడియంలో ఆస్ట్రేలియాను ఫైనల్లో ఓడించాలని సూర్య ఎంతో బాధతో చెప్పాడు. భారత్.. ఏ జట్టుతో ఫైనల్స్ ఆడినా.. విజేతగా చూడాలని కోరుకుంటున్నా.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

# మహేష్ మూవీ కారణంగా ఆమె డౌన్ ఫాల్ స్టార్ట్..!




'గిల్లి' అనే చిన్న కన్నడ సినిమాతో 2009తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. ఆకట్టుకునే అందంతో పాటు అదృష్టం కలిసి రావడంతో ఈ అమ్మడికి టాలీవుడ్‌లో కెరటం సినిమాతో ఎంట్రీ దక్కింది. టాలీవుడ్‌లో ఒక చిన్న హీరోయిన్‌గా, చిన్న సినిమాలతో పరిచయం అయిన రకుల్ ప్రీత్ సింగ్‌కి 2013లో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మంచి బ్రేక్‌ను ఇచ్చింది. ఆ సమయంలో ఉన్న మీడియం రేంజ్ హీరోయిన్స్‌తో పోల్చితే రకుల్ ప్రీత్ సింగ్ గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. ఒక్క హిట్ రావడంతో తెలుగులో బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లు దక్కించుకుంది. రామ్ చరణ్ తో బ్రూస్‌లీ సినిమాతో పాటు దాదాపు అందరు స్టార్ హీరోలతో సినిమాలను చేసింది. ఒకానొక సమయంలో మహేష్ బాబు వంటి స్టార్ హీరో సినిమాకు ఈమె డేట్లు లేక పోవడంతో నో చెప్పింది అనే వార్తలు వచ్చాయి.మహేష్ బాబు బ్రహ్మోత్సవం సినిమా కోసం ఈమెను సంప్రదించారని, కొన్ని కారణాల వల్ల ఆ సినిమాలో ఈమె నటించలేక పోయింది. అయితే వెంటనే ఈ అమ్మడికి మహేష్ బాబుతో స్పైడర్ సినిమాలో నటించే అవకాశం దక్కింది. ఆ సినిమా అతిపెద్ద డిజాస్టర్‌గా నిలిచింది. సినిమా మరీ ఇంత చెత్తగా ఉందేంట్రా బాబోయ్ అంటూ చాలా మంది అభిమానులే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మహేష్ బాబుతో ఇలాంటి సినిమాను తీసినందుకు గాను మురుగదాస్‌ను ఏం చేసినా తప్పు లేదు అంటూ ఆ సమయంలో ఫ్యాన్స్ పెద్ద ఎత్తున ట్రోల్ చేసిన విషయం తెల్సిందే. ఇప్పుడు రకుల్ ప్రీత్ సింగ్ ఆ సినిమా గురించి ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఈ మధ్య కాలంలో రకుల్ ప్రీత్ సింగ్ కేవలం సోషల్ మీడియాకే పరిమితం అయింది. సినిమాలు లేక అటు ఇటు చూస్తున్న ఈ అమ్మడు స్పైడర్ గురించి చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి.ఒక జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రకుల్ ప్రీత్ సింగ్ తన కెరీర్ గురించి పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసుకుంది. ఆ సమయంలోనే మీ కెరీర్‌లో అతి పెద్ద ఫెయిల్యూర్ అంటే దేన్ని చెప్తారు అంటూ హోస్ట్ ప్రశ్నించిన సమయంలో ఆమె కాస్త ఆలోచించి మహేష్ బాబు, మురుగదాస్ కాంబోలో వచ్చిన స్పైడర్ సినిమా అంటూ చెప్పుకొచ్చింది. ఆ సినిమా నా ఫెయిల్యూర్ కాదు, కానీ ఆ ఫెయిల్యూర్ వల్ల తన కెరీర్ చాలా ఎఫెక్ట్ అయిందని చెప్పుకొచ్చింది. ఆ ఫెయిల్యూర్ తర్వాత సినిమా ఇండస్ట్రీ ఇలా ఉంటుంది అని అర్థం అయింది. పైకి ఎదిగినప్పుడు పడి పోతాం అనే విషయం స్పైడర్ సినిమాతో అర్థం అయిందని రకుల్ ప్రీత్ సింగ్ ఆ సినిమా చేయడం పట్ల ఇండైరెక్ట్‌గా పశ్చాతాపం వ్యక్తం చేసింది. మహేష్ బాబు, మురుగదాస్ వంటి స్టార్స్ తో సినిమా అంటే చాలా ఊహించుకున్నాను అని, కానీ మొత్తం తలకిందులు అయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.రకుల్ ప్రీత్‌సింగ్ కెరీర్ ఈ మధ్య అస్సలు బాగాలేదు. కాస్త డెప్త్‌గా ఈమె కెరీర్‌ను విశ్లేషిస్తే స్పైడర్ సినిమా నుంచే ఈమె డౌన్ ఫాల్ ప్రారంభం అయినట్లుగా అనిపిస్తుందని చాలా మంది అంటూ ఉంటారు. తాజాగా రకుల్ ప్రీత్‌సింగ్ ఫీల్ అవుతున్నదాన్ని బట్టి చూస్తే ఆమె కూడా అదే ఆలోచనలో ఉన్నట్లు అనిపిస్తుంది. ఒకవేళ స్పైడర్ సినిమా కనుక రకుల్ చేసి ఉండకుంటే తప్పకుండా మరిన్ని మంచి సినిమా ఆఫర్లు ఈమె దక్కించుకుని ఉండేది, ఇప్పటి వరకు కూడా సినిమాలతో బిజీగా ఉండేదేమో అన్నట్లుగా పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రకుల్ ప్రీత్ సింగ్ టాలీవుడ్ లో ఆఫర్లు లేకున్నా బాలీవుడ్‌లో ఆఫర్లతో కెరీర్ ను నెట్టుకు వస్తుంది. అయితే టాలీవుడ్‌లో మళ్లీ బిజీ కావాలని ఈ అమ్మడు చాలా ప్రయత్నాలు చేస్తుంది. ఇప్పటికే పెళ్లి చేసుకున్న కారణంగా రకుల్ టాలీవుడ్‌లో మళ్లీ ఫామ్‌లోకి రావడం దాదాపు అసాధ్యం అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు.

# విశాల్ అంటేనే వివాదాలు.. ఎందుకలా..?



ఒకప్పుడు సూపర్ హిట్ సినిమాలతో అటు తమిళ్ ఇటు తెలుగు ఆడియన్స్ ని మెప్పించిన విశాల్ ఇప్పుడు పూర్తిగా కెరీర్ లో వెనకబడటమే కాకుండా ఉన్న కాస్త కూస్త ఇమేజ్ ని కూడా వరుస వివాదాలతో చెడగొట్టుకుంటున్నాడు. ఈమధ్య తరచు వివాదాల్లో ఉంటున్నాడు విశాల్. ముఖ్యంగా అతనితో సినిమాలు చేస్తున్న నిర్మాతలు, ఫైనాన్షియర్స్ తో విశాల్ వ్యవహరిస్తున్న తీరు అతని గ్రాఫ్ పడిపోయేలా చేస్తుంది. చాలా వరకు వివాదాలు ప్రొడ్యూసర్ కౌన్సిల్ దాకా వెళ్లగా ఒక వివాదం అయితే ఏకంగా కోర్ట్ కేసు దాకా వెళ్లింది.ఒక ఫైనాన్షియర్ దగ్గర విశాల్ తీసుకున్న 21 కోట్ల రూపాయలు లైకా సంస్థ క్లియర్ చేయగా.. అందుకు విశాల్ సినిమా డిస్ట్రిబ్యూషన్ రైట్స్ అడిగారట. అందుకు అప్పుడు విశాల్ సరే అని చెప్పి ఆ తర్వాత సైలెంట్ గా లైకాకు తెలియకుండానే సినిమా రైట్స్ అమ్మేశాడట. అంతేకాదు లైకాకు ఇవ్వాల్సిన డబ్బు కూడా తిరిగి ఇవ్వలేదట. ఐతే లైకా సంస్థ విశాల్ కు మాటలతో కాకుండా చేతల్లో చూపించాలని లీగల్ గా ప్రొసీడ్ అయ్యింది.మద్రాస్ హైకోర్టులో విశాల్ మీద కేసు వేసింది లైకా ప్రొడక్షన్. ఐతే రీసెంట్ గా హైకోర్ట్ సింగిల్ బెంచ్ జడ్జిమెంట్ ఇచ్చింది. లైకా సంస్థకే అనుకూలంగా తీర్పు ఇచ్చింది కోర్టు.. 21 కోట్ల రూపాయలు 30 శాతం వడ్డీ కలిపి విశాల్ లైకా సంస్థకు ఇవ్వాలని తీర్పు ఇచ్చింది. ఐతే విశాల్ ఈ తీర్పుపై కూడా మరోసారి అప్పీల్ కు వెళ్లాడు. విశాల్ తరపున లాయర్ కోర్టుని కోరగా అతని మీద సీరియస్ అయ్యింది హైకోర్టు. విశాల్ ధనవంతుడు కాకపోతే దివాళా తీసినట్టు ప్రకటిస్తారా అంటూ షాక్ ఇచ్చింది.విశాల్ 10 కోట్లను డిపాజిట్ చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. హీరోగా, నిర్మాతగా విశాల్ ఎంతో మంచి పాపులారిటీ తెచ్చుకున్నాడు. ఐతే ఈమధ్య సినిమాలు కూడా పెద్దగా చేయని విశాల్ ఎప్పటి నుంచో కొనసాగుతున్న ఈ కేసు విషయంలో మాత్రం హైకోర్టు నుంచి షాక్ తిన్నాడు. ఒకవేళ విశాల్ సైడ్ ఏదైనా వాస్తవం ఉంటే అది కోర్టుకి సమర్పించాల్సిన అవసరం ఉంది.ఫైనాన్షియల్ ఇష్యూస్ లో విశాల్ ఇలా ప్రతిసారి నిర్మాతలు, ఫైనాన్షియర్స్ తో వివాదాలు పెట్టుకోవడం అతని కెరీర్ కు ఏమాత్రం మంచిది కాదు. అసలే కెరీర్ లో చాలా వెనకబడిన విశాల్ తనతో సినిమా తీయాలంటే ఆలోచించే పరిస్థితికి వచ్చాడు. కెరీర్ సక్సెస్ లో లేదు.. ఇప్పుడు ఈ వివాదాలు కూడా విశాల్ ని మరింత వీక్ చేస్తున్నాయి. ఐతే ఈ కేసు విషయంపై విశాల్ ఏదైనా క్లారిటీ ఇస్తారా.. దీనిపై విశాల్ నుంచి ఎలాంటి స్పందన వస్తుంది అన్నది చూడాలి.

# ఏడో శతాబ్దం నాటి కథతో గోపీచంద్ 33!



మ్యాచో స్టార్ గోపీచంద్ కథానాయకుడిగా ఘాజీ,అంతరిక్షం లాంటి వైవిధ్యమైన చిత్రాలు తెరకెక్కించిన సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇద్దరి కాంబినేషన్ లో సినిమా అనగానే? ఓ వైబ్ మొదలైంది. గోపీచంద్ మరో ప్రయోగం చేయబోతున్నాడు? అన్నది స్పష్టమైంది. గోపీచంద్ 33వ సినిమాతో కొత్తగా ఏం చెప్పబోతున్నాడు? అన్న దానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇప్పటికే చారిత్రాత్మక నేపథ్యం గల కథ అని పోస్టర్స్, గ్లింప్స్ తో క్లారిటీ వచ్చేసింది. కానీ కథ పూర్వ పరాలు మాత్రం బయటకు రాలేదు. తాజాగా ఆ లీక్ కూడా అందేసింది. ఇది ఏడో శతాబ్దం కాలం నాటి కథ. ఓ యోధుడి పాత్రలో గోపీచంద్ కనిపించనున్నాడు.ఇప్పటికే నాలుగు షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. అందుకోసం మొత్తంగా 55 రోజుల పాటు, పని చేసింది టీమ్.గోపిచంద్‌తో పాటు ప్రధాన తారాగణంపై వెంకట్ మాస్టర్ కొరియోగ్రఫీలో ఓ భారీ ఇంటర్వెల్ యాక్షన్ సీక్వెన్స్ కూడా పూర్తి చేసారు. సినిమాకు ఈ యాక్షన్ ఎపిసోడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని యూనిట్ నుంచి లీకులందాయి. ఈ సన్నివేశాలు ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుందని టీమ్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందింది. హైదరాబాద్ శివారు ప్రాంతంలో కొన్ని ఎకరాల స్థలంలో భారీ సెట్లు వేసారు.ఈ సెట్ నిర్మాణం కోసం అయిదు కోట్లు ఖర్చు చేసినట్లు తెలిసింది. కొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరణ లో భాగంగా వాటిని నిర్మించినట్లు తెలుస్తోంది. పీరియాడిక్ కథ కావడంతో? బడ్జెట్ భారీ గానే ఖర్చు అవుతుంది. అయినా నిర్మాతలు ఎక్కడా రాజీ పడటం లేదు. ప్రేక్షకులకు ది బెస్ట్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వడం కోసం ఎంతో క్వాలిటీగా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే గోపిచంద్ బర్త్‌డే సందర్భంగా విడుదలై స్పెషల్ పోస్టర్, గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. యోధుడిలా కనిపించిన గోపిచంద్ తన పాత్రలోని ఇంటెన్స్ ని ప్రజెంట్ చేశారు. జానర్ ని టచ్ చేయడం సంకల్ప్ కు ఇదే తొలిసారి. ఘాజీ,అంతరిక్షం సినిమాలు పూర్తిగా సాంకేతిక ఆధారంగా తెరకెక్కించారు. వాస్తవ సంఘటనలు ఆధారంగా రూపొందించిన చిత్రాలవి. అలాంటి సంకల్ప్ ఆజానర్ వదిలేసి ఏకంగా చరిత్ర మూలాల్లోకి వెళ్లే సరికొత్త కథను చెప్పబోతున్నాడు. దీంతో విజువల్ గా ఎలా హైలైట్ చేస్తాడు? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇంత వరకూ యోధుడి పాత్రలను గోపీచంద్ కూడా పోషించలేదు. ఆ రకంగా మ్యాచో స్టార్ కి కూడా కొత్త అనుభవమనే చెప్పాలి. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాసా చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.

# బాలయ్య కల నిజం చేసే దర్శకుడు ఎవరు..?

పాతికేళ్ల క్రితం వచ్చిన ఆదిత్య 369 సినిమాకు సీక్వెల్ చేయాలని బాలకృష్ణ చాలా ఆసక్తిగా ఉన్నారు. ఆదిత్య 369 సీక్వెల్ కి ఆదిత్య 999 అనే టైటిల్ కూడా ఫిక్స్ చేశారు. ఈ సినిమా కథ దాదాపు పూర్తి కాగా డైరెక్షన్ కూడా బాలయ్య చేయాలని ముందు అనుకున్నా యాక్టింగ్, డైరెక్షన్ అంటే సినిమా అవుట్ పుట్ మీద ఎఫెక్ట్ పడుతుందని బాలకృష్ణ ఆ బాధ్యతను మరొకరి మీద పెట్టాలని అనుకున్నాడు. ముందు ఎవరిపేర్లనో అనుకున్న ఈ సినిమాకు ఫైనల్ గా క్రిష్ ని డైరెక్ట్ గా ఫిక్స్ చేశారని వార్తలు వచ్చాయి. ఐతే అనౌన్స్ చేయడమే తరువాయి ఇక సినిమా మొదలు పెట్టడమే అనుకోగా మళ్లీ క్రిష్ కూడా ఈ ప్రాజెక్ట్ నుంచి ఎగ్జిట్ అయ్యాడని టాక్. క్రిష్ ఈ ప్రాజెక్ట్ మీద రెండేళ్ల పైగా వర్క్ చేయాలని ఆలోచించి ఘాటితో డిజప్పాయింట్ చేసిన తను వెంటనే మరో సినిమా చేయాలని అనుకుంటున్నాడట. అందుకే బాలయ్య ఆదిత్య 999 సినిమా చేయడం కుదరదని చెప్పేశాడట.సో మళ్లీ ఎప్పటిలానే ఆదిత్య 999 సినిమాకు డైరెక్టర్ వాంటింగ్ ఉంది. ఆదిత్య 999 సినిమాకు స్టోరీ అంతా సిద్ధమైనా ఆ సినిమా కోసం సెట్ ప్రాపర్టీస్, ఇంకా షూటింగ్ కూడా ఎక్కువ టైం పట్టేలా ఉందని తెలుస్తుంది. అందుకే అప్పటివరకు వేరే సినిమా చేసే అవకాశం లేకపోవడం వల్ల క్రిష్ లాంటి డైరెక్టర్స్ ఈ మూవీని వదులుకుంటున్నారట.ఆల్రెడీ హరి హర వీరమల్లు కోసమే నాలుగేళ్లు టైం వేస్ట్ చేసి ఫైనల్ గా అతను బయటకు వచ్చాక మరో దర్శకుడు ఆ సినిమా పూర్తి చేసి రిలీజ్ చేశాడు. మళ్లీ ఆ ఛాన్స్ మరో సినిమాకు ఇవ్వడం ఎందుకనే ఆలోచనతో క్రిష్ ఈ నిర్ణయం తీసుకున్నాడని అంటున్నారు. క్రిష్ కాదన్నాడు సరే ఆదిత్య 999 సినిమా తీసే డైరెక్టర్ ఎవరు అన్నది ప్రస్తుతానికి ఆన్సర్ దొరకట్లేదు. క్రిష్ కాకుండా ఈ మూవీని ఎవరు డైరెక్ట్ చేస్తారన్నది గెస్ చేస్తూ సోషల్ మీడియాలో కొందరు కామెంట్స్ చేస్తున్నారు.మరి బాలయ్య ఈ ఛాన్స్ ఎవరికి ఇస్తారన్నది చూడాలి. మరోపక్క ఆదిత్య 999 సినిమాలో నందమూరి వారసుడు మోక్షజ్ఞ కూడా నటిస్తాడన్న న్యూస్ ఫ్యాన్స్ ని ఖుషి చేస్తుంది. మోక్షజ్ఞ ఎంట్రీ సినిమా కాబట్టి సినిమా విషయంలో బాలకృష్ణ ఎక్కడ కాంప్రమైజ్ అయ్యే ఛాన్స్ లేదు. ఐతే త్వరలోనే డైరెక్టర్ ని ఫైనల్ చేసి ఆదిత్య 999 మొదలు పెడతారని తెలుస్తుంది. నెక్స్ట్ వీక్ అఖండ 2తో ప్రేక్షకుల ముందుకు వస్తున్న బాలకృష్ణ గోపీచంద్ మలినేనితో ఒక సినిమా లైన్ లో పెట్టాడు. ఆ సినిమా కూడా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లబోతుందని తెలుస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM